## సహకార సంఘాల బలోపేతంతో ఆర్థికాభివృద్ధి సాధ్యం



16లో.. జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 10, జనవరి 2025 | 16 పేజీలు


# నేడే కోర మీసాలోడి కళ్యాణ మహోత్సవం



- హాజరవుతున్న మంత్రి పొన్నం, ప్రముఖులు
- 10న బ్రహ్మోత్సవాలు ప్రారంభం
- 18 న అగ్ని గుండాలతో పూర్తవుతాయి
- భక్తులకు అన్ని సౌకర్యాలతో ఏర్పాట్లు

భీమదేవరపల్లి, ప్రభాతవార్త: కోర మీసాల వీరభద్రుని కళ్యాణ మహోత్సవానికి ఆలయ అధికారులు సర్వం సిద్ధం చేశారు. తెలంగాణ రాష్ట్ర లోని ప్రసిద్ధిగాంచిన వీరభద్రుని దేవాలయంలో సంక్రాంతి పర్వదినాన కళ్యాణ మహోత్సవానికి లక్షలాది భక్తులుఅధిక సంఖ్యలో కోరికలు నెరవేరేందుకు గుమ్మమీసాలు, కోర మీసాలు, పట్టు వస్త్రాలు సమర్పించి భక్తులు ప్రీతి పాత్రులు అవుతారు. తెలంగాణ రాష్ట్ర నలుమూలల ద్వారా అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యే క్రమంలో భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలవకుండా లోటుపాట్లు లేకుండా అధికారులు సమిష్టిగా కృషి చేస్తున్నారు.

16 లో..

# కొండపర్తి ప్రగతికి చేయుత



2 లో..

- గ్రామస్తులలో సమావేశమైన కలెక్టర్ దివాకర్
- మామొర ఆలకించలేదని గ్రామస్తుల ఆవేదన
- పలువిషయాలు తెలిసిన గ్రామస్తులు
- రాష్టగవర్నర్ కృష్ణదేవ్ ప్రత్యేక దృష్టని కలెక్టర్ వెల్లడి
- ఇప్పటికే కొండపర్తిలో ప్రారంభమైన పనులు

తాడ్వాయి, ప్రభాతవార్త: మండలంలోని కొండపర్తి గ్రామాన్ని జిల్లాకలెక్టర్ దివాకర్ టిఎస్ సందర్శించారు. గ్రామస్తులతొ సమావేశ మయ్యారు.ఇక్కడనెలకొన్న సమస్యలను అడిగి తెలుసు కున్నారు. దశాబ్దాల కాలంగా మాగ్రామాన్ని ఎవరు పట్టించు కోలేదు. ఏకంగా రాష్టగవర్నర్ దృష్టిలోకి మీగ్రామసమస్యలు వెల్లాయి. కోట్లాదిరూపాయలతో పనులు చేపడుతున్నారు. ఆక్రమంలోనివే కమ్యూనిటి హల్ నిర్మాణం ఇంకా. ఇద్యా, వైద్యం, రోడ్లనిర్మాణం, సాగునీటి సౌకర్యం, మహిళా సంఘాల అభివృద్ధి దీర్ఘకాలంగా ఏమిఉన్నాయె అవన్నీ చేసేందుకు అడుగులు వేస్తున్నామని తెలిపారు గవర్నర్ కృష్ణదేవ్ కొండపర్తిని అభివృద్ధి చేసేందుకు దత్తత తీసుకున్నట్లు ప్రిన్సిపాల్ సెక్రేటరీ కిశోర్ కుమార్ ఆదేశించినట్లు తెలిపారు. గ్రామస్తుల నుంచి ఇంకేమైన సమస్యలు ఉన్నట్లయితె చెప్పాలని కలెక్టర్ గ్రామస్తులకు సూచించారు.

# హెవీ వెహికల్ నడపే డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలి..



16లో..

## జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

ప్రభాతవార్త, బాలసముద్రం : గురువారం హనుమకొండ ములుగు రోడ్డు పరిధిలోని ఆర్టీసీ శిక్షణ కళాశాలలో జిల్లా షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం, లైట్, హెవీ మోటర్ డ్రైవింగ్ శిక్షణ ముగింపు, ధ్రువీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ నుండి ఒక మంచి కార్యక్రమాన్ని నిర్వహించారని అన్నారు. హెవీ వెహికల్ నడపడం మామూలు విషయం కాదని, చాలా జాగ్రత్తగా నడపాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. డ్రైవింగ్ లో నైపుణ్యాలను గురించి శిక్షణలో తెలుసుకున్నారని అన్నారు. అర్బన్ ప్రాంతంలో ఉన్న జిల్లాకు ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించాలన్నారు. శిక్షణ పొంది ధ్రువీకరణ పత్రాలు పొందిన వారు టీ ప్రైడ్ పథకం కింద ఎస్సీ ఎస్టీలకు రాయితీ వస్తుందని, జిల్లా స్థాయి కమిటీలో సబ్సిడీని అప్రూవ్ చేస్తుంటామన్నారు.

# కొండపర్తిప్రగతికి చేయుత

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో ఓమారుమూల ప్రాంతం అభివృద్ధిచెందని గిరిజన గ్రామం కావాలని గవర్నర్ ములుగుజిల్లాలోని తాడ్వాయి మండలం కొండపర్తిపై దృష్టి పెట్టడం అదృష్టం ఈగ్రామాన్ని వరించి నట్లయింది. ఇప్పటికే లక్షలాదిరూపాయలతో గ్రామంలో కమ్యూనిటిహాల్ ను నిర్మిస్తున్నారని, కలెక్టర్ సమావేశంలో గ్రామస్తులకు తెలిపారు. అంతెకాకుండా సాగునీటి సౌకర్యానికి పెద్దపీట వేస్తున్నట్లు సూచించారు. ఇకనుంచి మీరు అధైర్య పడవద్దని తెలిపారు. ఓ ఆదర్స గ్రామంకానున్నది. గవర్నర్ విష్ణదేవ్ వర్మ కృతనిశ్చయంతొ ఈగ్రామాన్ని మోడల్ విలేజిగా చేయనున్నారు. అంతేకాకుండా మంత్రిసీతక్క చొరవతొ ములుగుజిల్లా లోనిమారుమూలన గల తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామాన్ని ఎంచుకున్నట్లు తెలిపారు. విద్యా, తాగునీరు, ఈపనులన్నీ ఓప్రణాళిక ప్రకారంగా చేపట్టనున్నట్లు తెలిపారు. పనులుపూర్తి కాగానె రాష్ట్రగవర్నర్ కొండపర్తిని సందర్సించి పనులను పరశీలించి మీతో మాట్లాడుతారని సూచించారు. ఏకంగా గవర్నర్ మీగ్రానికి వస్తున్నారంటే ఎంతటి అదృష్టవంతుడు మీరు ఇకనుంచి అభివృద్దిలో కొండపర్తి ఒకడుగు ముందంజలో ఉంటుందన్నారు. గ్రామంలో రోడ్లన్నీ కలియతిరిగి పరశీలించారు. అంతేకాకుండా వివిధశాఖల



అధికారులతొ కొండపర్తిలోని, బడిలొసమావేశమయ్యారు. గ్రామస్తులు తెలిపిన పనులపై అధికారులు దృష్టిపెట్టి పూర్తిచేయాలని, అధికారులను ఆదేశించారు. ట్రాన్స్ కో డీ ఈ పల్సం నాగేశ్వర్ రావు, ఎం పి డీ ఓ వసూనరాణి, కార్యదర్సి రాజశేఖర్, ఆర్ ఐ సాంబయ్య, ఐటిడీ ఏ,, ఏ ఈ రాము ,ఆర్ అండ్ బి ,పిఆర్ ,ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖల అధికారులు, గ్రామస్తులు అర్రెం లచ్చుపటేల్ సీతారాములు మహిళలు, యువకులు తదితరులు





# విశ్వహిందూ పరిషత్ స్వాగతం పలుకుతోంది..

## సనాతనధర్మం, గోరక్షణ, దేవాలయపరిరక్షణకు కృషిచేయాలి



**జనగామ టౌన్, జనవరి 9 ప్రభాతవార్త :** సనాతన ధర్మం, దేవాలయ పరిరక్షణ, గోరక్షణ కోసం కృషిచేసే హిందువులందరికీ విశ్వహిందూ పరిషత్ సమూహంలోకి స్వాగతం పలుకుతుందని విశ్వహిందూ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోహనకృష్ణ భార్గవ తెలిపారు. జిల్లా కేంద్రంలోని శ్రీరాంనగర్ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోహనకృష్ణ భార్గవ ఆధ్వర్యంలో గురువారం నూతన కార్యవర్గ సభ్యుల పరిచయ సమావేశం నిర్వహించారు. అధ్యక్షులు అద్వకేట్ మంచాల రవీందర్ గారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన జిల్లా కమిటీ విస్తరణ, బాధ్యతలు కేటాయింపు, విభాగాలకు ప్రముఖ్‌లను, జిల్లాలోని మండాలాలకు ప్రభారీలను కేటాయించడం, కార్యనిర్వహణ మండలితో పాటుగా భవిష్యత్ కార్యాచరణ వంటి కీలక అంశాలపై కార్యవర్గ సభ్యులు చర్చించారు. జిల్లా ప్రభారీ శ్రీరాంఉదయ్ కుమార్ అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో విశ్వహిందూ పరిషత్ కార్యవర్గం ఉండేలా విస్తరణ జరపాలని కోరారు. అధ్యక్షులు రవీందర్ మాట్లాడుతూ నూతన సభ్యులకు స్వాగతం పలుకుతూ ధర్మ పరిరక్షణకు తను, ధన, మన రూపేణా కృషిచేయాలని కోరారు. మోహనకృష్ణ మాట్లాడుతూ జాతీయ భావజాలం, సనాతన ధర్మంపట్ల విశ్వాసం, దేవాలయ పరిరక్షణ, గోరక్షణ వంటి ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొనదలచిన హిందువులందరూ విశ్వహిందూ పరిషత్‌లోచేరి సనాతన ధర్మ రక్షణకు కృషి చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రంగా నర్సింహ్మారావ్, బచ్చు బాలనారాయణ, బుధారపు లావణ్య, వెలిగినమటం శివకుమార్, పాశం శ్రీశైలం, జక్కా నర్సిరెడ్డి, యెలసాని కృష్ణమూర్తి, ఆమంచ రవి, గుర్రం సదన్‌రావ్, కల్లెంనాగరాజు, ఉపేందర్‌రెడ్డి, రాంబాబు, బాలరాజు, సోమనర్సింహ్మాచారి, దేశురాథోడ్, కృష్ణమాచార్య, అంబాల శివనాథ్ పాల్గొన్నారు.

# ఎన్నాళ్లకో డ్రైనేజీల మరమ్మత్తు?..

## తీసిన బురదతో కంపు!..

## పరకాలలో డ్రైనేజీలు అస్తవ్యస్తం

(ప్రభాత వార్త పరకాల )

పదేండ్ల క్రితం నిర్మించిన డ్రైనేజీలు అవి. ఎన్నాళ్లకో డ్రైనేజీలు చేస్తారు. వాటిలో నుంచి తోడేసిన బురదను రోడ్డు మీదనే వేస్తారు. ఆ కంపుతో ఏరియాలో నడువలేని నిలువ లేని దుర్భర పరిస్థితి. ఈ ఉదంతం పరకాల పురపాలక సంఘం పరిధిలోని పరకాల వెల్లంపల్లి (అంబాల) రహదారిలో నెలకొంది. గురువారం స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పరకాల బస్ స్టేషన్ చెంతనే ఉన్న వెల్లంపల్లి రహదారిలో డ్రైనేజీ పూడుకు పోవడంతో ఆ రూటులోని దుకాణదారుల ముందు ఉన్న డ్రైనేజీలపై వేసుకున్న రాళ్ళను తొలగించారు. తదుపరి డ్రైనేజీలో పేరుకుపోయిన బురదను బయటకు తీసి రోడ్డు మీద వేశారు. దాంతో ఆ రహదారి మొత్తం కంపు దుర్వాసనతో పేరుకుపోయింది. డ్రైనేజీ నుంచి బయటికి తీసిన మురికి బురదను అక్కడి నుంచి తొలిగించకపోవడంతో కంపు కోరుతుంది. దానితో ఆ ప్రాంతంలోని కొందరు వ్యాపారులు దుర్వాసన భరించలేక షాపులు మూసివేసుకున్నారు. ఆ బురద మట్టిని, చెత్తను తరలించి సాధారణ పరిస్థితి కల్పించాలని కోరుతున్నారు.

# బోటనీ పాఠ్యప్రణాళిక అధ్యక్షులుగా డాక్టర్ కర్ణాకర్‌రావు

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 9 ప్రభాతవార్త :** కాకతీయ విశ్వవిద్యాలయ బోటనీ విభాగ పాఠ్యప్రణాళిక అధ్యక్షులుగా బోటనీ విభాగ ఒప్పంద అధ్యాపకులు డాక్టర్ పి.కరుణాకర్‌రావు ను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ఉత్తర్వులు జారిచేశారు. దీనికి సంబందించిన ఉత్తర్వులను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి నుంచి స్వీకరించారు. డాక్టర్ కరుణాకర్‌రావు ప్రస్తుత ఇంచార్జ్ పాఠ్యప్రణాళిక అధ్యక్షులు ఆచార్య జి.హనుమంతు నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ పి.కరుణాకర్ రావు ను అభినందించారు.

# డీటీఎఫ్ ఉపాధ్యాయసంఘం నూతన కమిటీ ఎన్నిక

**పాలకుర్తి, జనవరి 9 ప్రభాతవార్త :** పాలకుర్తి మండల డెమోక్రటిక్ టీచర్స్ఫెడరేషన్ ఉపాధ్యాయ సంఘం నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు ఇప్ప రాంరెడ్డి, ఉపాధ్యక్షులు ఎండి.షరీఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో మండల అధ్యక్షుడిగా చిదురాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా దేవగిరి సూర్యప్రకాష్, ఉపాధ్యక్షులుగా పి శోభారాణి, పి.కమలాకర్ రెడ్డి, ఎస్. విజయేందర్ కార్యదర్శులుగా ఎం. శ్రీనివాస్, యు. అశోక్, జి.ప్రణయ్ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎండి.షరీఫ్, సిహెచ్.వెంకటాచారి ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఈ.యాకయ్య, ఆడిట్ కమిటీ సభ్యులుగా ఎన్.శ్రీనివాస్, మెహరున్నిసాబేగంలను ఎన్నుకున్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వ లక్ష్యం

**రఘునాథపల్లి, జనవరి 9 ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ మండలఅధ్యక్షులు కోళ్లరవి గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి మాట్లాడుతూ స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ పథకం ద్వారా రఘునాథపల్లి మండలానికి రూ.1.25కోట్లతో సీసీరోడ్ల నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా కంచనపల్లి గ్రామనికి 50 లక్షలు నిధులు మంజూరు కాగా, గబ్బెటకు 10లక్షలు, కన్నయపల్లికి 10లక్షలు, కోడూరుకు 10లక్షలు, రామన్నగూడేంకు 5లక్షలు, మండలగూడెంకు 5లక్షలు, మేకలగట్టుకు 5లక్షలు, రామరాయని బంగ్లాకు లక్షలు, దాసన్నగూడెంకు 5లక్షలు, లక్ష్మీతండాకు 5లక్షలు, గోవర్ధనగిరికి 5లక్షలు నిధులతో సీసీరోడ్డు నిర్మాణ పనులకు ఆమోదం లభించినట్టు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి బొల్లం మణికంఠ, మార్కెట్ డైరెక్టర్ తోటకూరిరమేష్, కొలిపాకమల్లేష్, లోనే రవీందర్, నామాల బుచ్చయ్య, లోనే శ్రవణ్ కుమార్, గడ్డమీది కిరణ్, బక్కయాదగిరి, చెంచు రమేష్, మహ్మద్ యాకూబ్, బానోతు బన్ సూర్య, లోనేసోమాజి, అంజయ్య, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.3.91లక్షలు

**బచ్చన్నపేట, జనవరి 9 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ శైవక్షేత్రలలో ఒక్కటైన కొడ్వటూరు సిద్దేశ్వరస్వామి దేవస్థానం హుండీలను లెక్కించగా వందరోజులకు గాను రూ.3లక్షల91వేల, మూడువందల యాభైరెండు రూపాయలు వచ్చినట్లు ఆలయ ఈవో చిందంవంశీ తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయశాఖ ఇన్స్పెక్టర్ బోనగిరి మేకల వెంకటలక్ష్మీ, కార్యనిర్వహణ అధికారి చిందం వంశీ, గ్రామకార్యదర్శి రూప, ఆలయప్రధాన అర్చకులు, ఆలయసిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముఖ్య నేతలతో దయాకర్‌రావు సమావేశం



**పాలకుర్తి, జనవరి 9 ప్రభాతవార్త :** పాలకుర్తి మండలకేంద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చేలా కార్యకర్తలు అండగా ఉండాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై దయాకర్‌రావు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ వ్యతిరేకత విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. సమావేశంలో మండలాధ్యక్షుడు నవీన్, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

# హనుమకొండ నగరంలో నూతన గోద్రెజ్ జెర్సీ మిల్క్ పార్లల్ ఏర్పాటు

**ప్రభాతవార్త సుబేదారి:** హనుమకొండ ఎన్జీవోస్ కాలనీలోని వడ్డేపల్లి ప్రాంతంలో గురువారం రోజు ఉదయం గోద్రెజ్ కంపెనీ ఆధ్వర్యంలో జెర్సీ మిల్క్ పార్లల్ లో కంపెనీ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీకాంత్ ఏరియా సేల్స్ మేనేజర్ విజయ్ కుమార్ ఏరియా సేల్స్ ఎగ్జిక్యూటివ్ గడ్డం అనిల్ ఆధ్వర్యంలో డిస్ట్రిబ్యూటర్స్ శ్రీనివాస్ సాత్విక్ పాల్గొని మిల్క్ పార్లల్ ను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ మాట్లాడుతూ జెర్సీ పాలు స్వచ్ఛమైనవి వీటిలో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయని కస్టమర్లకు అందుబాటులో సరసమైన ధరలకు పాలు పెరుగు పన్నీర్ బట్టర్ మిల్క్ లస్సి వెయ్యి బాదం పాలు వంటి రకరకాల మిల్క్ ప్రొడక్షన్ ఈ పార్లర్ లో అందుబాటులో ఉంచి కస్టమర్లకు హోమ్ డెలివరీ సదుపాయాన్ని కూడా కలిగిస్తూ కంపెనీని ముందుకు నడిపిస్తామన్నారు ఈ కార్యక్రమంలో కంపెనీ డీజీఎం , ఏ ఎస్ ఎం , ఏసీఇ, డిస్ట్రిబ్యూటర్లతోపాటు ప్రమోటర్లు కస్టమర్లు పాల్గొన్నారు

## ద్విచక్ర వాహన చోరీ

**ముఠా సభ్యుల అరెస్ట్..**

**ఏసిపి దేవేందర్ రెడ్డి**

*ప్రభాతవార్త సుబేదారి:*



ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడుతున్న నలుగురు ముఠా సభ్యులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 06 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు హనుమకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి తెలిపారు. సుబేదారి పోలీసు స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసిపి దేవేందర్ రెడ్డి, సుబేదారి ఇన్స్పెక్టర్ పి. సత్యనారాయణ రెడ్డి తో కలిసి, వివరాలను వెల్లడించారు. గురువారం అదాలత్ సెంటర్ వద్ద సుబేదారి సబ్ ఇన్స్పెక్టర్ గాలిబ్ తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా..నలుగురు వ్యక్తులు అనుమానస్పదంగా వెళ్తుండగా వారిని పట్టుకుని విచారించగా హనుమకొండ మచిలీ బజార్ మరియు పరకాల మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన ముసుకుల అఖిల్, ముసుగుల అభిరామ్,ముస్కల సిద్ధార్థ, మునకల మధుసూదన్ అనే వారుసుబేదారి, కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రాంనగర్, సాయి నగర్, బాలసముద్రం, భవాని నగర్, నయీమ్ నగర్, అమరావతి నగర్ ప్రాంతాలలో రాత్రి సమయాలలో ఇళ్లల్లో ఉన్న ద్విచక్ర వాహనాలను దొంగతనం చేసి వాటిని అమ్మి. వచ్చే డబ్బుతో జల్సాలు చేయాలని నిర్ణయించుకున్నారు... అరెస్టు చేసిన నలుగురు నిందితుల నుండి 4,60,000 విలువగల (6)ద్విచక్ర వాహనాలను 3 సెల్ ఫోన్ల స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించారు.... నిందితులను పట్టుకొని చోరీ సొత్తును స్వాధీన చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన సుబేదారి సర్కిల్ ఇన్స్పెక్టర్ పి సత్యనారాయణ రెడ్డి. ఇన్స్పెక్టర్ గాలిబ్, ఏఎస్ఐ పాపయ్య, హెడ్ కానిస్టేబుల్ రోషన్ అలీ, కానిస్టేబుల్ అఖిల్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి అభినందించారు.... ఈ కార్యక్రమంలో ఎస్సై లు రామారావు, ఫణి, ఘాలిబ్ లు పాల్గొన్నారు.

## చైనా మాంజా విక్రయిస్తే చర్యలు

*గూడూరు, జనవరి 9, ప్రభాతవార్త*

నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజా విక్రయించినా, వినియోగించినా చట్టపరమైన చర్యలు తప్పవని గూడూరు సిఐ బాబురావు అన్నారు. ఈమేరకు గురువారం మండల కేంద్రంలోని పలు దుకాణాల్లో తనిఖీలు చేపట్టి పతంగిల ఎగిరివేత కొరకు ఉపయోగించే దారాలను పరిశీలించారు. గూడూరు సర్కిల్‌లోని గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల్లో చైనా మాంజా వినియోగంపై నిషేధం విధించడం జరిగిందని, ఎవరైనా చైనా మాంజా విక్రయించినా, దానివలన ఎవరికైనా ప్రమాదం జరిగినా వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. చైనా మాంజాల వాడకం వల్ల పర్యావరణానికి విపత్తుగా మారడమే కాకుండా ఇతర ప్రమాదాలు కూడా జరిగే అవకాశం ఉన్నందున మాంజా విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం చైనా మాంజా అమ్మినా, కొనుగోలు చేసి ఉపయోగించినా నేరమేనన్నారు. దీనికి ఏడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.10వేల జరిమానా విధించే అవకాశం ఉందన్నారు. గాలిపటాలు ఎగురవేసే వారు చైనా మాంజా వాడకుండా ఎవరికి హాని కలగని ఇతర సాధారణ దారంతో ఎగురవేయాలని సూచించారు. చైనా మాంజా విక్రయిస్తున్నా, వినియోగిస్తున్నా తెలిసిన వారు డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. గూడూరులో చేపట్టిన తనిఖీల్లో సిఐతో పాటు సర్కిల్‌లోని ఎస్ఐలు కుశకుమార్, రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



# మరో మూడు రోజుల్లో ఐలోని జాతర

**ఈసారి కూడా ఉత్సవ కమిటీ**

**లేకుండానే జాతర ..**

**దేవాదాయ మంత్రి లేకుండానే సమీక్ష ..**

**ఇంకా పూర్తికాని ఏర్పాట్లు**

*ప్రభాతవార్త ప్రతినిధి , వరంగల్*



మరో మూడు రోజుల్లో రాష్ట్రంలో అత్యంత ప్రాశస్త్యం కలిగిన ఐలోని మల్లన్న జాతర ప్రారంభం కాబోతుంది. జాతర విజయవంతం చేయడానికి దాదాపు నెల రోజుల ముందు జిల్లాకు చెందిన మంత్రులు మరియు దేవాదాయ శాఖ మంత్రి ఆధ్వర్యంలో జరిగే జాతర ఏర్పాట్లపై సమీక్ష ఈసారి మొక్కుబడిగా సాగింది. స్థానిక ఎమ్మెల్యే నాగరాజు అధ్యక్షతన మంగళవారం జరిగిన సమీక్షలు జాతర ఏర్పాట్లకు కనీసం ఎన్ని నిధులు కేటాయించారో ప్రభుత్వం స్పష్టం చేయకపోవడంతో జాతర నిర్వహణపై అధికారులు అయోమయంలో పడ్డారు. సమీక్షా సమావేశంలో కూడా ఏ ఒక్క శాఖ అధికారి పూర్తిస్థాయి సమాచారం లేకుండానే పాల్గొన్నారు జాతర ఏర్పాట్లపై ఈ సమావేశంలో ఎలాంటి బడ్జెట్ కేటాయింపులు లేకుండానే సమీక్ష ముయ్యడంతో దేవాదాయ శాఖ అధికారులు తలలు పట్టుకుంటున్నారు.. అయినవోలు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం జనవరిలో సంక్రాంతికి ముందు వైభవంగా జరుగుతాయి రాష్ట్రవ్యాప్తంగా వేల మంది భక్తులు భక్తిశ్రద్ధలతో మల్లికార్జున స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లిస్తారు. ఈనెల 13వ తేదీ నుండి ప్రారంభం అయ్యే నేపథ్యంలో జాతర నిర్వహణపై నెల ముందునుండే జరిగే సమీక్ష సమావేశం ఈసారి ఐదు రోజుల ముందుగా జరగడం జాతరపై ప్రభుత్వం ఎలాంటి శ్రద్ధ ఉందో అర్థం చేసుకోవచ్చు.. .. జాతరలో పూర్తి కాని ఏర్పాట్లు అయినవోలు మల్లన్న జాతర సంక్రాంతికి మొదలై ఉగాది వరకు అంగరంగ వైభవంగా జరిగే మల్లన్న జాతరకు రాష్ట్రవ్యాప్తంగా లక్షలమంది భక్తులు హాజరవుతారు మరో మూడు రోజుల్లో ప్రారంభమయ్యాయి జాతర నేపథ్యంలో భక్తులకు సరిపడా మరుగుదొడ్లు, త్రాగునీరు, క్యూ లైన్ల ఏర్పాట్లు , పారిశుద్ధం తదితర సమస్యలపై ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోకపోవడం తో ఈసారి భక్తులకు తిప్పలు తప్పవని దేవాదాయ శాఖ అధికారులతో పాటు స్థానిక ప్రజలు అభిప్రాయపడుతున్నారు... ఇప్పటికైనా జిల్లా మంత్రి మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ స్వయంగా జాతరను సందర్శించి ఏర్పాట్లపై సరైన ప్రణాళికను రూపొందించి అధికారులను అప్రమత్తం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది..

## రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ డైరీ-క్యాలెండర్ ఆవిష్కరణ

*జనగామ టౌన్, జనవరి 9 ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం జనగామ జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా చేతుల మీదుగా డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా శాఖ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.హరిబాబు, మండల యూనిట్ అధ్యక్షులు, కార్యదర్శి కే.జగదీశ్వరాచారి, లక్ష్మీనారాయణ, నరసింహారెడ్డి, ఆజం అలీ, సిద్ది మల్లయ్య, బిక్షపతి, ప్రసాద్ జ్ఞానేశ్వర్, విజయకుమార్, కార్య నిర్వాహకవర్గ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశ పరీక్ష పై హిందీ ఉపాధ్యాయురాలి ప్రచారం

*జనవరి 9 ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*



ఉమ్మడి జిల్లాలోని 2025 26విద్యా సంవత్సరంలో సాంఘిక సంక్షేమ గురుకులాలతో పాటు బిసి, ట్రైబల్ వెల్ఫేర్ మరియు జనరల్ గురుకులాల్లో ప్రవేశ పరీక్ష అవగాహన కార్యక్రమంలో భాగంగా హన్మకొండ హంటర్ రోడ్డులో ఉన్న ధర్మసాగర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు మాడిశెట్టి సుధ, ప్రిన్సిపాల్ సల్ల శైలజ ఆధ్వర్యంలో వరంగల్ ఆటో నగర్ లో ఉన్న గిర్మాజి పేట ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలను సందర్శించి.గురుకులాల్లో ప్రవేశం కోసం నాల్గవ తరగతి మరియు 6 నుంచి 9తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులందరిని ఫిబ్రవరి 1వతేదీలోగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.దరఖాస్తు చేసుకున్న వారికి ఫిబ్రవరి 23న జిల్లాకేంద్రాలలో పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. ఈసందర్భంగా గురుకుల పాఠశాలలో కల్పించే వసతులు,విద్యా ప్రమాణాలు, క్రీడలు తదితర అంశాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ పి.నాగమణి, ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ శ్యామల రావు,దుర్గం రవి, భూపాల్ , బుచ్చి రెడ్డి,అఫ్సర్, వి. రాజేందర్ తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద..**

*జనవరి 9, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*



రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని రోడ్డు భద్రతా మాసోత్సవా ల కమిటీ ఛైర్మన్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లా కలెక్టరేట్లో గురువారం రోడ్డు భద్రత మహోత్సవాల కమిటీ మీటింగ్ జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 1 నుండి 31 వరకు రోడ్డు భద్రతా మాస ఉత్సవాల అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకు జిల్లాలో జనవరి 31 వరకు నిర్వహించే రోడ్డు భద్రత మాస ఉత్సవాల ఏర్పాటుకు రోడ్డు అండ్ బిల్డింగ్స్ అధికారి నిర్దేశించిన ఆయా శాఖల అధికారులు వారు చేయవలసిన విధివిధానాలను రూపొందించి యాక్షన్ ప్లాన్ తయారు చేసి కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు మరియు మరణాలలో 75 నుండి 80 డ్రైవర్ల తప్పిదాల వల్ల సంభవిస్తాయని పేర్కొన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం మరియు డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించడం వలన ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని నియంత్రించడం వలన ప్రమాదాలను అరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి రవీందర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జైపాల్ రెడ్డి, డిఆర్ఓ విజయలక్ష్మి, ఆర్ అండ్ బి ఈఈ జితేందర్ రెడ్డి, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్లేట్లు గ్లాసులు వితరణ

*బూర్గంపహాడ్, జనవరి 9 ప్రభాతవార్త:*

బూర్గం పహాడ్ మండల పరిధిలోని సారపాక పంచాయతీ పరిధి గాంధీ నగర్ లో నీ రెండు అంగన్వాడి కేంద్రాల లో హోప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు గురువారం వితరణగా అందించారు. ఆ సంస్థ వ్యవస్థాపకులు ,ఛైర్మన్ డి ప్రసన్న కుమార్ సిడిపిఒ రేవతి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సిడిపిఒ హోప్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ప్రసన్నకుమార్ విద్యార్థులకు మానవత్వంతో సహాయం చేయడం హర్షనీయమని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ట్రస్ట్ ఛైర్మన్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ తన సంస్థ ద్వారా పలు సేవ కార్యక్రమాలు చేపడుతున్నామని వాటిలో భాగంగానే ఈ అంగన్వాడి కేంద్రాలలో విద్యార్థులకు ప్లేట్లు అందించడం జరిగిందని తెలిపారు. నిసహాయులకు ,పేదవారికి సహాయం అందించటమే తమ సంస్థ ప్రధాన ఉద్దేశం అని అన్నారు . సంస్థ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ,విద్యార్థులు పాల్గొన్నారు.




## టీజీవో క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి



గురువారం ఐడిఓసి కార్యాలయంలో టీజీఓ క్యాలెండర్‌ను జయశంకర్ భూపాపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... టీజీఓ క్యాలెండర్ రూపకల్పన చేయడం పట్ల అభినందించారు. ఉద్యోగులు మరియు ప్రజల మధ్య సమన్వయాన్ని పెంచే దిశగా సహాయపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి,టీజీవో అధ్యక్షులు శైలజ, ప్రధాన కార్యదర్శి అవినాష్, విజయ భాస్కర్ సంధాని, డా. మధుసూదన్, సిద్ధార్థ, వాలియా నాయక్, రాములు, శ్రీనాధ్, చిన్నయ్య,గోపాల కృష్ణమూర్తి, ఖాజా మొహినుద్దీన్, శ్రీనివాస్, నాగరాజు తదితర అసోసియేషన్ బాధ్యులు పాల్గొన్నారు.

## బీజేపి కాటారం మండల అధ్యక్షుడుగా పాగె రంజిత్ కుమార్

కాటారం, జనవరి 9, ప్రభాతవార్త



బీజేపి కాటారం మండల అధ్యక్షుడుగా కొత్తపల్లి గ్రామానికి చెందిన పాగె రంజిత్ కుమార్ ఎన్నిక అయినట్టు బీజేపి పెద్దపల్లి సంస్థగత ఎన్నికల అధికారి అయ్యన్న భూమయ్య, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి నియమించారు. రంజిత్ గతంలో విద్యార్థి దశలో ఏబివిపి నాయకునిగా జిల్లా, రాష్ట్ర స్థాయిలో అనేక బాధ్యతలు నిర్వహించి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాగె రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, ఎన్నికల అధికారి భూమయ్య, పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి, మండల ఎన్నికల అధికారి పిల్లలమర్రి సంపత్‌లకు మరియు సీనియర్ నాయకులకు, బూత్ అధ్యక్షులకు, కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు. మండలంలోని ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని పేర్కొన్నారు.

## గోల్డ్‌మెడల్స్ సాధించిన గురుకుల విద్యార్థులు

కాటారం, జనవరి 9, ప్రభాతవార్త

సిఎం కప్‌లో కాటారం ట్రైబల్ వెల్ఫేర్ గురుకులం విద్యార్థులు గోల్డ్‌మెడల్స్ సాధించినట్లు తెలిపారు. గత నెలలో నిర్వహించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఖోఖో కబడ్డీ వాలీబాల్ హ్యాండ్‌బాల్ క్రీడలలో అత్యంత ప్రతిభ కనబరిచి ఉమ్మడి వరంగల్ జిల్లాకు ప్రాతినిధ్యం వహించి అత్యం ప్రతిభ కనబరిచి వాలీబాల్, హ్యాండ్‌బాల్ క్రీడలలో మొదటి స్థానంలో గోల్డ్‌మెడల్ సాధించి రూ.లక్ష గెలుపొందినట్లు తెలిపారు. అందులో కాటారం ట్రైబల్ గురుకులం క్రీడాకారులు ఉండడం చాలా సంతోషకరమైన విషయమని కళాశాల ప్రిన్సిపాల్ బి.లాలు, వైస్ ప్రిన్సిపాల్ హెచ్.రాజేందర్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి తెలిపారు. ఇట్టి ఎంపిక పట్ల కళాశాల పిడి మహేందర్, పిఈటి శ్రీనివాస్, కోచ్ వెంకటేష్, కళాశాల ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు.



## కేజీబివీలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

కాటారం, జనవరి 9, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. హరిదాసులు, బసవన్నల వేషధారణాలతో పిల్లలు అలరించారు. రంగవల్లులు బొమ్మల కొలువు, భోగిమంటలు, భోగిపళ్ళు, గాలిపటాలు ఎగురవేయడంతో పాటు పిండిదంచడం, పిండి తిరగలిలో విసరడం సకినాలు పోయడం సంక్రాంతి పండుగ విశిష్టత గురించి ప్రిన్సిపాల్ చల్ల సునీత వివరించారు. సహకరించిన ఉపాధ్యాయ బృందానికి విద్యార్థినీలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చల్ల సునీత, విజయ, సరిత, అరుణ, సుజాత, మణిమాల(రాజమణి)2 స్వప్న, కవిత, శ్రీలత, లక్ష్మీ, శిరీష, రమ్య, నళినితో పాటు విద్యార్థినీలు పాల్గొన్నారు.

## కారోబర్, సిబ్బంది క్యాలెండర్ ఆవిష్కరణ

మహాముత్తారం, జనవరి 9, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ కారోబర్ మరియు సిబ్బంది అసోసియేషన్-2025 క్యాలెండర్‌ను గురువారం మహాముత్తారం(అడవిముత్తారం) ఎస్సై మహేందర్ కుమార్ యాదవ్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస రావు, కారోబర్ సంఘం అధ్యక్షులు కాంతల శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఫశోద్దీన్, కో-ఆర్డినేటర్ పుల్యాల రాజు, కారోబర్లు అంకరి శ్రీనివాస్, రజనీకాంత్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు టీషర్ట్‌ల అందజేత

మహాముత్తారం, జనవరి 9, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలోని క్రికెట్ క్రీడాకారులకు కాంగ్రెస్ నాయకులు సుడాటి సుగుణాకర్ రావు టీషర్ట్‌లను గురువారం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు స్నేహపూర్వక వాతావారణం కలిగి ఉండాలని వారు తెలిపారు. కార్యక్రమంలో క్రికెట్ క్రీడాకారులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు చేయూత

### -హోటల్ యాజమాని రూ.5వేల అందజేత

కాటారం, జనవరి 9, ప్రభాతవార్త



కాటారం మండల కేంద్రంలోని గారెపల్లి ముఖ్య కూడలిలో గల రామన్న(ముకుందమ్మ) హోటల్ యాజమాని, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బెల్లంకొండ రామన్న గురువారం సీసీ కెమెరాల ఏర్పాటు కోసం తనవంతు సహాయంగా చేయూతనిచ్చారు. ఈసందర్భంగా కాటారం ఎస్సై మ్యాక అభినవ్‌కు రూ.5,000/-లను అందజేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా రామన్న సీసీ కెమెరాల తోడ్పాటుకు చేయూతనిచ్చినందుకు గాను పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు అభినందించారు.

## అటవీ మాంసం పట్టివేత

మహాముత్తారం, జనవరి 9, ప్రభాతవార్త

అటవీ మాంసంను అటవీశాఖ అధికారులు పట్టుకున్న సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో గురువారం చోటుచేసుకుంది. మండలంలోని పెగడపల్లి రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంతంలో అటవీ జంతువుల కోసం వేటగాళ్లు ఉచ్చుళ్లు అమర్చగా పెగడపల్లి డిప్యూటీ రేంజ్ అధికారి హుస్సేన్ తమ సిబ్బందితో పక్కా సమాచారం మేరకు దాడి నిర్వహించగా అటవీ జంతువు మాంసం వేటకు పాల్పడిన కొర్ర సత్యంను అదుపులోకి తీసుకొని పశు వైద్యశాలలో పంచనామా నిర్వహించినట్లు తెలిపారు. దీంతో సత్యంను అరెస్ట్ చేసినట్లు డిప్యూటీ రేంజ్ అధికారి హుస్సేన్ తెలిపారు.

## బిజెపి మండల అధ్యక్షులు నియమాకం.

భూపాలపల్లి టౌన్, జనవరి 9, ప్రభాత వార్త:

బిజెపి రాష్ట్ర ఎన్నికల అధికారి యెండల లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు భూపాలపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాలకు బిజెపి పార్టీ మండల అధ్యక్షులను, జిల్లా కౌన్సిల్ సభ్యులను బిజెపి పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎన్నికల అధికారి కడగంచి రమేష్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బిజెపి పార్టీ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడిగా గీస సంపత్, గణపురం మండల అధ్యక్షుడిగా ఊర నవీన్ రావు, రేగొండ మండల అధ్యక్షుడిగా బండి శ్రీనివాస్, శాయంపేట మండల అధ్యక్షుడగా నరహరిశెట్టి రామకృష్ణ, మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడిగా మోరే వేణుగోపాల్ రెడ్డి లను నియమించినట్లు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.

## వాహనాలు పాడైతే రిపేర్ అవుతాయి

### ప్రాణాలు పోతే తిరిగి రావు

### ఆర్టీవో సందాని

చిట్యాల, జనవరి 9 ప్రభాతవార్త:



వాహనాలు పాడైతే రిపేర్ అవుతాయి.. ప్రాణాలు పోతే తిరిగి రావని , వాహనదారులు ప్రమాదాలకు గురికాకుండా తూచా తప్పకుండా రోడ్డు భద్రత నియమాలు పాటించి, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆర్టీవో సందని అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఐ శ్రావణ్ కుమార్ అధ్యక్షతన అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఆర్టీవో సంధాని హాజరై మాట్లాడారు. వాహనదారులు మద్యం సేవించి, వాహనాల నడప రాదని హెచ్చరించారు, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే, జైలు శిక్షతోపాటు, లైసెన్సులను రద్దు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ట్రిబుల్ రైడింగ్ కు పాలు పడితే రూ 10 వేలు జరిమానా విధించడం జరుగుతుందని, ప్రతి వాహనదారుడికి లైసెన్స్ తో పాటు వాహనానికి ఇన్సూరెన్స్ ఉండాలని అన్నారు. మైనర్లు డ్రైవింగ్ చేస్తే, వారికి వాహనం ఇచ్చిన వారికి ఆరు నెలలు జైలు శిక్ష పడుతుందని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. సమావేశంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ , ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, పోలీస్ సిబ్బంది అస్లాం, లింగన్న, నవీన్, రాజు, ప్రసాద్, కళాశాల లెక్చరర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మిట్టపల్లి సురేందర్ జన్మదిన వేడుకలు

చిట్యాల, జనవరి 9 ప్రభాతవార్త ;

నంది అవార్డు గ్రహీత, వర్ధమాన సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మిట్టపల్లి మిత్రమండలి వ్యవస్థాపక అధ్యక్షుడు పుల్ల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని హైస్కూల్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్స్ , విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. సురేందర్ మరిన్ని అవార్డు అందుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి, గుంటూరు పల్లి మాజీ సర్పంచ్ పువ్వాటి రాణి వెంకటేశ్వర్లు, ప్రముఖ జానపద కళాకారులు గోల్కొండ బుచ్చన్న, జన్నె యుగేందర్, పుల్యాల నరేష్, మిట్టపల్లి మిత్రమండలి సభ్యులు మాసు రమేష్, పుల్ల అశోక్, సంజయ్, సన్నీ, కళాకారులు పాల్గొన్నారు.



# పంటలకు కనీస మద్దతు ధర గ్యారెంటీ చట్టం చేయాలి

**ఏ.ఐ.యు.కే.ఎస్. వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి**

*ప్రభాతవార్త సుబేదారి:*

జనవరి 9న ఇండియా డిమాండ్ డే గా జరపాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం (తి।గిరేళీ)జాతీయ కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు వరంగల్ కలెక్టర్ కార్యాలయంలో పి.ఆర్.ఓ. పి.విశ్వ ప్రసాద్ కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ప్రతినిధి బృందంతో ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం (తి।గిరేళీ) వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి మాట్లాడుతూ కేంద్రం లో బిజెపి ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం మద్దతు ధరలు నిర్ణయించి అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తెలిపారు. దేశ రైతాంగానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండించిన అన్ని రకాల పంటలకు 50 శాతం పెట్టుబడి కలిపి మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం ఢిల్లీ కేంద్రంగా ఉద్యమించిన రైతులపై అక్రమంగా బనాయించిన కేసులను రద్దు చేయాలని , ఉద్యమం సందర్భంగా మరణించిన అమర రైతు కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న అజిత్ సింగ్ దల్లే వాలతో చర్చించి దీక్షను ఉపసంహరణ చేయించి ఆయన్ని కాపాడాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ లో ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రైతు భరోసాను 15000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి నేడు 12000 రూపాయలు ఇస్తామని క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం చేయడం రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయడమేనని అన్నారు. అర్హులైన రైతులందరికీ రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయకుండా కోతలు విధించడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదన్నారు. ఇచ్చిన హామీ ప్రకారంగా ఎలాంటి ఆంక్షలు లేకుండా రెండు పంటలకు 15 వేల రూపాయల చొప్పున రైతుల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులందరినీ ఐక్య చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం(తి।గిరేళీ)జిల్లా కోశాధికారి మైదం పాణి, ఏఐయుకేఎస్ వరంగల్ జిల్లా నాయకులు అర్షం సుధాకర్, సతీష్ ,ప్రకాష్, రమేష్ ,నరేష్ ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ జామ్ కు చెక్ !

**చేపలు మార్కెట్ మార్పు మరి...**

**రోడ్డు మీద తోపుడు బండ్ల మాటేమిటీ?**

*( ప్రభాత వార్త పరకాల )*

ట్రాఫిక్ జామ్ నివారించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. పరకాల పట్టణానికి ప్రధాన రహదారి అయిన కూరగాయల మార్కెట్ ప్రాంతంలోని రోడ్డు అది. మార్కెట్ లో కూరగాయలు, మటన్, చికెన్, ఇతరత్రా సరుకులు ఖరీదు చేసుకోవడానికి స్థానికులతో పాటు ఇతర గ్రామాలకు చెందిన ప్రజలు క్రయ విక్రయాలు కొన్ని తరలివస్తారు. వాళ్ళు వాహనాలు నిలిపే ప్రదేశంలోనే నడిరోడ్డు మీద చేపల విక్రయాలు నిర్వహిస్తుండడంతో ట్రాఫిక్ జామ్ సమస్య అనివార్యంగా జరిగింది. ఆ రోడ్డు మీద నుంచి వివిధ పాఠశాలల బస్సులు నడుస్తాయి. నడిరోడ్డు మీద నిర్వహించే చేపల వ్యాపారంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారని గతంలో ఒకసారి చేపల విక్రయాలు మార్కెట్ ఆవరణలోనే నిర్వహించుకోవాలని మార్చారు. దాంతో కూరగాయల చెంతనే చేపల విక్రయాలు కొనసాగడం శాకాహారులకు ఇబ్బంది మారింది. కొన్నాళ్ళు సమస్య కొనసాగింది. తదనంతరం చేపల వ్యాపారులు తిరిగి రోడ్డు మీదికి వచ్చారు. దాంతో స్థానిక వాహనదారులకు, వివిధ గ్రామాల ప్రజల వాహనాలకు ఆటంకం ఏర్పడింది. దాంతో స్థానిక అధికారులు జోక్యం చేసుకుని చేపల మార్కెట్ మార్పు చేశారు. రోడ్డు మీద తోపుడు బండ్ల మాటేమిటీ? పరకాల హన్మకొండ హుజురాబాద్ ప్రధాన రహదారిలో నిత్యం రద్దీగా ఉంటుంది. ఆర్టీసీ బస్సులు, ట్రాన్స్‌పోర్ట్ లారీలు, ఆటోలు, కార్లు, ద్విచక్ర వాహనాలు వందల సంఖ్యలో నడుస్తుంటాయి. అయితే ఆ రద్దీ రహదారిలోనే, ఫుట్ పాత్ లతో పాటు రోడ్డును కూడా ఆక్రమించుకుని తోపుడు బండ్ల అడ్డాలు కొనసాగుతున్నాయి. వారు నడిపే పండ్ల వ్యాపారం, ఇతర సామాగ్రి వ్యాపారం వేలల్లో కొనసాగుతున్నట్లు సమాచారం. ఆ రహదారిలో ఉన్న భవనాలలో లక్షలాది రూపాయల అద్దె చెల్లించి వ్యాపారం నిర్వహించుకుంటే, ఎలాంటి అద్దె లేకుండానే వీళ్ళు వ్యాపారం చేస్తూ, అద్దె దారులకు ఆటంకంగా మారారు. అంతేగాకుండా తోపుడు బండ్ల వ్యాపారుల వద్ద ఖరీదు చేసే వినియోగదారులు స్థలం లేక రోడ్డు మీదనే వాహనాలు నిలుపడంతో తరుచూ ట్రాఫిక్ జామ్ సమస్య నెలకొంటుంది. ట్రాఫిక్ జామ్ సమస్యను నివారించేందుకు పురపాలకులు, పోలీసులు చొరవ చూపాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.



# రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ లో హనుమకొండ విద్యార్థుల ప్రతిభ

*ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగము) జనవరి 9:*

మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల లోని ఎస్. వి. కె.ఎమ్. పాఠశాల యందు తేది 07.01.2024 నుండి తేది 09.01.2024.వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ రాజ్యాస్థరియ బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శని మరియు ఇన్స్పైర్ మనక్ ప్రాజెక్టు పోటీల యందు ముగ్గురు హనుమకొండ విద్యార్థులు ప్రతిభ కనబరచినందుకు హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి మరియు జిల్లా సైన్స్ అధికారి ఎస్.శ్రీనివాస స్వామి అభినందించారు.ఇన్స్పైర్ విభాగంలో ఏకశిలా హైస్కూల్ పున్నేల్ కు చెందిన గైడ్ ఉపాధ్యాయుడు జి.రమేష్ మార్గదర్శకత్వంలో కె.జెస్సీ,8 వతరగతి యొక్క ప్రాజెక్ట్ "ఎ గ్లోవ్స్ ఫర్ ఉమెన్ సేఫ్టీ అనే ప్రాజెక్ట్ జాతీయస్థాయి కి ఎంపిక అయింది. ఈ నెల 19 వ తేదీనా పుదుచ్చేరి లో నిర్వహించబోయే దక్షిణ భారత సైన్స్ ఫెయిర్ కు హసన్ పర్తి లోని పెంబర్తి ఏకశిలా టెక్నో స్కూల్ గైడ్ ఉపాధ్యాయిని హెచ్.మాధవి పర్యవేక్షణ లో 9వ తరగతి చదువుతున్న ఎం.మన్వితరెడ్డి నేచురల్ ఫార్మింగ్ సబ్ థీమ్ యందు రూపొందించిన మోర్ మాయిశ్చర్ విత్ లెస్ వాటర్ అనే ప్రాజెక్టు ఎంపిక అయింది. మిలెట్స్ ఫర్ సస్ స్టేయినబుల్ ఫ్యూచర్ అనే శీర్షిక మీద నిర్వహించిన రాష్ట్ర స్థాయి సెమినార్ లో హనుమకొండ లోని రోజరి హై స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న బి.విష్ణు వేద్ ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నాడు.విజేతలకు జడ్చర్ల నియోజకవర్గ శాసన సభ్యుడు జానం పల్లి అనిరుధ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ విజైంద్రభూయి ।తిలీ, రాష్ట్ర విద్యా శిక్షణా పరిశోధనా మండలి సంచాలకుడు జి.రమేష్ ,మహబూబ్ నగర్ జిల్లా విద్యా శాఖ అధికారి ఏ .ప్రవీణ్ కుమార్ లు జ్ఞాపిక మరియు సర్టిఫికెట్ లు ప్రధానం చేసారు.









# నేడు ముక్కోటి ఏకాదశి

**డివిజన్ వ్యాప్తంగా ముస్తాబైన వైష్ణవాలయాలు**

**ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు**

*(ప్రభాతవార్త పరకాల )*

వైకుంఠ ఏకాదశి రోజున మహా విష్ణువు గరుడ వాహన రూఢుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగి వచ్చి దర్శనమిస్తాడని భక్తుల నమ్మకం. శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా పరకాల డివిజన్ వ్యాప్తంగా వైష్ణవాలయాలను ముస్తాబు చేశారు. ఉత్తర ద్వార దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయాను విద్యుత్ దీపాలు, మామిడి తోరణాలు, పూలతో అలంకరించారు.



పట్టణంలో...పట్టణంలోని పలు ఆలయాలు వైకుంఠ ఏకాదశికి ముస్తాబ య్యాయి. ఉత్తర ద్వార దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు, క్యూలైన్ ఏర్పాటు చేశారు. ఉదయం 4 గంటల నుంచే దర్శనం కోసం ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. ఆలయాన్ని పూలతో అందంగా అలంకరించారు. భవాని కుంకుమేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు కోమాళ్లపల్లి నాగభూషణ శర్మ మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి రోజు ఉత్తర ద్వార దర్శనం చేసుకోవడం ద్వారా శుభం కలుగుతుందని పేర్కొన్నారు. అయ్య ప్ప, సాయిబాబా, చెన్నకేశవ ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఉత్తరద్వార దర్శన ప్రాశస్తం..ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి రోజే ఉత్తర ద్వారం ద్వారా దర్శనం కల్పిస్తారు. ఉత్తర ద్వారానికి పూజలు జరిపి దర్శనాన్ని ప్రారంభిస్తారు. ఉపవాసాలు పాటించి దేవదేవున్ని ఆరాధిస్తూ జాగరణ పాటిస్తారు. మూడు కోట్ల మంది దేవతలు వైకుంఠానికి వెళ్ళి ఉత్తర ద్వార దర్శనం ద్వారా విష్ణుమూర్తిని దర్శించు కుంటారు. ఆలయాల్లో ఉదయం 4 గంటల నుంచి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం ఉంటుంది. మహా విష్ణువు యోగ నిద్ర నుంచి మేల్కొనే పర్వదినాన్ని ముక్కోటి ఏకాదశిగా ఆలయాల్లో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇండ్లలో విష్ణుమూర్తికి తీపి పదార్థాల్లో పచ్చకర్పూరం కలిపి నైవేద్యం, క్షీరఅన్నం, ఆవుపాలతో కలిపి చేసిన పొంగలి నైవేద్యం పెడతారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మార్క రఘుపతి గౌడ్**

*పరకాల జనవరి 9 (ప్రభాత వార్త )*

ఈ నెల 26 నుండి భరోసా రైతుల ఖాతాలోకి జమ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడంతో తెలంగాణలో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మార్క రఘుపతి గౌడ్ అన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అని రైతుల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఇప్పటికే రెండు లక్షల రైతు రుణమాఫీ చేసిన ప్రభుత్వం ఇప్పుడు రైతు భరోసా అమలు చెయ్యడంతో రైతులు చాలా సంతోషంగా ఉన్నారన్నారు, ఏ రాష్ట్రం చెయ్యని, ఎన్నడూ లేని విధంగా భూమి లేని నిరు పేదలకు కూడా సంవత్సరానికి రూ.12000లు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం మన రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. అలాగే ఎన్నో సంవత్సరాలుగా నిరు పేదలు ఎదురుచూస్తున్న రేషన్ కార్డులు కూడా ఘనతంత్ర దినోత్సవం రోజు నుండి అమలు చేయనుండడంతో తెలంగాణ ప్రజలందరూ చాలా సంతోషంగా ఉన్నారన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



# బిజెపి కార్యాలయం పై కాంగ్రెస్ కార్యకర్తల దాడి అమానుషం

**ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తోనే దేశం అభివృద్ధి**
**తెలంగాణలో హామీలు విస్మరించిన కాంగ్రెస్**
**బిజెపి జిల్లా ఎన్నికల అధికారి విజయచందర్ రెడ్డి**
**మహబూబాద్ మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్**
**బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం**

**ములుగు, జనవరి 9, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా కేంద్రంలో బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం గారి ఆధ్వర్యంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి జిల్లా ఎన్నికల అధికారి విజయ చందర్ రెడ్డి గారు మరియు మహబూబాద్ పార్లమెంట్ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్ గారు మాట్లాడుతూ గత నాలుగు నెలల నుండి భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించి క్రియాశీల సభ్యత్వాల మరియు బూత్ అధ్యక్షులను అదేవిధంగా ములుగు నియోజక వర్గంలోని మండల అధ్యక్షులను ఈరోజు ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ములుగు మండల అధ్యక్షులుగా రాయించు నాగరాజు వెంకటాపూర్ మండల అధ్యక్షులుగా పైడాకుల మల్లేష్ గోవిందరావుపేట మండల అధ్యక్షులుగా మార్క సతీష్ ఎటునాగారం మండల అధ్యక్షులుగా వినుకోలు చక్రవర్తి తాడ్వాయి మండల అధ్యక్షులుగా తాళ్లపల్లి లక్ష్మణ్ మంగపేట మండల అధ్యక్షులుగా రావుల జానకి రావు కన్నయ్య గూడెం మండల అధ్యక్షులుగా దుర్గం సమ్మక్క కొత్తగూడెం మండల అధ్యక్షులుగా యాదగిరి మురళి గంగారం మండల అధ్యక్షులుగా స్వర్ణ పక్క నరేందర్ లు మండల అధ్యక్షులుగా ఎన్నిక కావడం జరిగిందని అన్నారు మండల అధ్యక్షులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ రాబోయే ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అధికారమే లక్ష్యంగా పనిచేయాలని దిశా నిర్దేశం తెలియజేయడం జరిగిందని అన్నారు అదేవిధంగా మహబూబాద్ పార్లమెంటు సభ్యులు అజ్మీర సీతారాం నాయక్ గారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గత రెండు రోజుల క్రితం జరిగిన దాడికి నిరసనగా నిన్న ములుగు జిల్లా కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగిందని అన్నారు. ధర్నా కార్యక్రమంలో భాగంగా ధర్నాలు చేసే రాజకీయ నాయకుల పై కార్యకర్తలపై కేసులు పెట్టడం కాంగ్రెస్ పార్టీ పిరికిపంద అన్నారు. కావాలని



ములుగు మండల స్థానిక ఎస్సై గారు ఇరవై ఒక్క మందిపై కేసు పెట్టడం చాలా విడ్డూరం అని అన్నారు. ఒక ఎస్సై రాజకీయ నాయకుల పై కేసు పెట్టి జైలుకు పంపించే దిశగా కాంగ్రెస్ పరిపాలన జరుగుతుందని అన్నారు. ప్రశ్నించే గొంతును నొక్కడం ఇదెక్కడి న్యాయం అని అన్నారు కావాలని కక్షపూరితంగా ములుగు జిల్లా బిజెపి నాయకులను అరెస్టులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గు చేయడం అని అన్నారు సంవత్సర కాలంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు శూన్యం చేసిందని అన్నారు. 420 హామీలు ఆరు గ్యారెంటీలు ఇచ్చి ఇష్టానుసారంగా హిందూ దేవి దేవతలపై ప్రమాణాలు వేసి తెలంగాణ ప్రజల ఓటులను లబ్ధి పొంది గద్దె ఎక్కిన సీఎం రేవంత్ రెడ్డి హామీలను నెరవేర్చకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుచేటు అని అన్నారు తెలంగాణ ప్రభుత్వానికి ఒకటే విన్నపం చేస్తున్నాము. రాబోయే రోజులలో స్థానిక ఎలక్షన్లలో తప్పకుండా మేము తగిన బుద్ధి చెబుతామని అన్నారు రాష్ట్రంలో సీఎం కుర్చీకి రక్షణ లేకుండా పోయిందని అన్నారు. సీఎం రేవంత్ కుర్చీని ఎవరు గుంజుకుంటారో భయంతో నెలకు 20 సార్లు ఢిల్లీకి వెళ్లి ముడుపులు అప్పజెప్పి రావడం జరుగుతుందని అన్నారు మంత్రుల మధ్య సైక్యత లేక మంత్రి పదవులను పదవులను కూడా వద్దని రాజీనామా చేసే పరిస్థితి కాంగ్రెస్ పార్టీకి ఏర్పడిందని అన్నారు గడిచిన సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల నుండి తీవ్రమైన వ్యతిరేకత తెలంగాణలో ఏర్పడిందని అన్నారు ఆ వ్యతిరేకతను తెలంగాణ ప్రజలలో మరిచి పోవాలని ఉద్దేశంతో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పై దాడి చేసింది అని అన్నారు మీకు దమ్ము ధైర్యం ఉంటే 400 హామీలు ఆరు గ్యారెంటీలు స్థానిక ఎలక్షన్లలో తక్షణమే అమలు చేసి యావత్ తెలంగాణ ప్రజానీకానికి అంకితం చేయాలని డిమాండ్ చేశారు ఈరోజు కేంద్రంలో ఇస్తున్న నిధులతోటి రాష్ట్రంలో సీఎం కుర్చీ నడుస్తుందని అన్నారు. లోటు బడ్జెట్ తో ఉద్యోగస్తులకు నెల జీతం ఈయన్ని పరిస్థితి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అన్నారు 10 సంవత్సరాల కాలంలో అయిన అప్పు కాంగ్రెస్ పార్టీ సంవత్సర కాలంలోనే అప్పుతెచ్చిందని అన్నారు ఇంతటి దౌర్భాగ్యమైన వ్యవస్థ ఇంకా ఎక్కడైనా ఉందా అన్నయ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతలపూడి భాస్కర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజ్మీర కృష్ణవేణి నాయక్ ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ ములుగు అసెంబ్లీ కన్వీనర్ జాడి వెంకన్న ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి శీలమంతుల రవీంద్ర చారి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్నికల కృష్ణకరరావు ములుగు మండల అధ్యక్షులు రాయించు నాగరాజు వెంకటాపూర్ మండల అధ్యక్షులు పైడాకుల మల్లేష్ గోవిందపేట మండల అధ్యక్షులు మార్కా సతీష్ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మణ్ ఎటునాగారం మండల అధ్యక్షులు వినుకోలు చక్రవర్తి మంగపేట మండల అధ్యక్షులు రావుల జానకిరావు కన్నయ్య గూడెం మండల అధ్యక్షులు దుర్గం సమ్మక్క కొత్తగూడెం మండల అధ్యక్షులు యాదగిరి మురళి గంగారం మండల అధ్యక్షులు స్వర్ణపాక నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటకుల కనువిందు సుర గొండయ్యగుట్ట,,!!

**అబ్బుర పరచే రాతిగుహలు ఏసు శిలువలు**
**ఇవి ఏకాలం నాటివో, చరిత్ర ఏ యుగానిదో**
**చెన్నైపరిశోదన సంస్థ చర్చీ ప్రతినిధులు**
**సంఘపెద్దబాగేనర్సింహులుఆద్వర్యంలో సందర్శన**



**తాడ్వాయి ప్రభాతవార్త(09జనవరి)** ఏజెన్సీ ప్రాంతమైన పర్యటకులకు కనివిందు చేసెవిధంగా సూరగొండయ గుట్టలోని పలురకాల ఆదికాలంనాటివి అబ్బుర పరుస్తున్నాయి. మండలంలోని కాటాపురం సమీపంలోగల దామెరవాయ కి కిలోమీటర్ దూరంలో సూరగొండయ గుట్టను చెన్నైయికి చెందిన చర్చీప్రతినిధుల బృందం సందర్సించారు. సంఘ పెద్దబాగె నర్సింహులు ఆద్వర్యంలో సందర్సించి ప్రార్ధనలు చేశారు. చెన్నైకి చెందిన చర్చీ సంస్థ ప్రతినిధుల బృందం సందర్సించడం ఈగుట్టను ఇదే మొదటి సారని తెలిపారు. ఈగుట్టలో ఏశుక్రీస్తు శిలువలు ఉండటం ఆశ్చర్యం వేస్తుందన్నారు. రాతిగుహలు రకరకాలుగ ఉండటం ఇవిఏకాలం నాటివో చరిత్ర ఏ యుగానిదో అన్నారు ఆదిమానవుల కాలంలో కూడ దేవుల్లను పూజించినట్లు ,దీన్నిబట్టిచూస్తె ఆది మానవులు నాగరికథ తెలిసిన తర్వాత అడవుల్లో ఇలాంటి గుట్టలపై నివశించినట్లు ఆనవాళ్లు ఉన్నాయన్నారు. గుట్లోని చెక్కబడిన శిలువలకు పూలమాలలు వేసిప్రార్ధనలు చేశారు. చెన్నైకి చెందిన చర్చీసంస్థ ప్రపినిధులు పలు దినపత్రికలలో సూర గొండయ్య గుట్ట విశిష్టతను తెలుసు కున వచ్చినట్లు తెలిపారు .పరశోదనాత్మకంగా రాతి గుహలు అబ్బుర పరుస్తున్నాయి. శిలువలైతె ఆశ్చర్యంగా ఉన్నా యన్నారు. చెన్నైయికి చెందిన 70 మంది పరఖశోదక బృందం రావడం ఇంకా వెలుగూలోకి వస్తున్నాయి. ఈగుట్టను పర్యాటక కేంద్రంచేస్తె పర్యాకుల సందర్సన పెరుగుతుందన్నారు. చెన్నైకిచెందిన పరిశోదక ప్రతినిధులకు గుట్టవద్ద తాగూనీరు, బోజనవసతి సౌకర్యాలను కల్పించారు ఆయనసేవలు మరువ లేనివని ఆ సంస్థ ప్రతినిథులుకొనియాడారు. ఈకా్రక్రమంలో కాటా పురం, పాస్టర్ సతీష్, బీరెల్లిపాస్టర్ రవీందర్, ప్రతినిధులు వినోద్ ,సంఘం ఇంచార్చీ సైలురాజు, గ్రామాల గౌరవులు పాయం సమ్మయ్య, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## అవాస్తవ ప్రకటనలు సరికాదు

**బిట్స్ పాఠశాలకు అన్ని అనుమతులు ఉన్నాయి**
**బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి**

**ములుగు, జనవరి 9, ప్రభాతవార్త :** బిట్స్ పాఠశాలపై కొంతమంది దురుద్దేశంతో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఇది సరికాదని ఆ పాఠశాల విద్యాసంస్థల చైర్మన్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి ఒక ప్రకటనలో ఖండించారు. మానస ఎడ్యుకేషనల్ సొసైటీ రిజిస్టర్ నెంబర్1488/2004 మరియు అనుమతుల తోటి మరియు విద్యాశాఖ అనుమతుల తోటి బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ పూర్తి నియమాలకు లోబడి తరగతులు నడపడం జరుగుతుంది. కానీ మాపై కొందరు వ్యక్తులు దురుద్దేశంతో మా ఎదుగుదలను ఓర్వలేక నిరాధారణమైన ఆరోపణలను చేయడం జరుగుతుంది. దీన్ని పూర్తిస్థాయిగా బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ గా (డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ రెడ్డి గారు) ఖండిస్తున్నాను . మేము పూర్తిస్థాయి వసతులతో పాఠశాల ప్రాంగణాన్ని పరిమిత సంఖ్యలో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. మా పాఠశాలలో పనిచేస్తున్న అధ్యాపక బృందం పూర్తిస్థాయి అర్హతలను కలిగి ఉన్నారు. అదే విధంగా 1200 మంది విద్యార్థిని విద్యార్థులు కాకుండా, ఈ ప్రాంగణంలో కేవలం 380 మంది విద్యార్థిని విద్యార్థులు మాత్రమే విద్యను అభ్యసించుచున్నారు.

# ములుగు వార్త

## సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ కి సాధన స్కూల్ విద్యార్థిని

**జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని**



**ములుగు, జనవరి 9, ప్రభాతవార్త :** జనవరి 7 నుండి 9 వరకు మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల యందు నిర్వహించబడినటువంటి రాష్ట్రస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన మరియు ఇన్స్పైర్ మనక్ యందు న్యాచురల్ ఫామింగ్ విభాగంలో సీనియర్ విభాగానికి సంబంధించిన విద్యార్థిని లక్ష్మీ ప్రసన్న ములుగు జిల్లా సాధన హై స్కూల్ నుండి ఎంపిక కావడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి ములుగు జి పానిని గారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 11,12 తేదీలలో నిర్వహించబడినటువంటి జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనయందు ఎంపిక కాబడి ఈనెల 7 నుండి 9 వరకు మహబూబ్నగర్ జడ్చర్లలో నిర్వహించబడినటువంటి జాతీయస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి సౌత్ ఇండియా స్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని, ఈ సందర్భంగా విద్యార్థిని లక్ష్మీ ప్రసన్నాని ప్రోత్సహించినటువంటి గైడ్ టీచర్ బండారు ప్రణీత్ ని మరియు రెస్పాండెంట్ దుగ్గిరెడ్డి సురేందర్ రెడ్డి ని డీఈఓ గారు అభినందించడం జరిగింది. అనంతరం జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ మాట్లాడుతూ సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ కు ములుగు జిల్లా నుండి ఎంపిక కాబడినటువంటి విద్యార్థికి అభినందనలు తెలుపుతూ పాండిచ్చేరిలో నిర్వహించబడే సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ కి ప్రాజెక్టును డెవలప్ చేసుకుని సంసిద్ధులుగా ఉండాలని వారు అన్నారు. వీరు ఈనెల 19 నుండి పాండిచ్చేరిలో నిర్వహించబడే సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ కి హాజరు కావాల్సి ఉంటుందని వారు తెలిపారు.

## టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా కార్యవర్గ సమావేశం

**యూనియన్ బలోపేతానికి కృషి చేయాలి**
**సభ్యుల సమస్యలు పరిష్కారానికి ముందుండాలి**
**ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా కృషి చేయాలి**
**టీఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి మేడి చైతన్య**




**ములుగు, జనవరి 9, ప్రభాతవార్త :** టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా కార్యవర్గ సమావేశం టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలురాజు గారి అధ్యక్షతన టీఎన్జీవో భవన్ ములుగులో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం నందు ఈ క్రింది అంశాల మీద తీర్మానించడం జరిగింది. ప్రిపరేషన్ ఆఫ్ క్యాలెండర్ మరియు డైరీ 2025 యూనియన్ సభ్యత్వ నమోదు హౌసింగ్ సొసైటీ ఏర్పాటు యూనియన్ లో ఖాళీ అయిన పోస్టుల భర్తీ . ఈ సమావేశంలో అధ్యక్షులు పోలురాజు మాట్లాడుతూ యూనియన్ సభ్యులు అందరూ సమిష్టిగా కృషిచేసి యూనియన్ మరింత ముందుకు తీసుకెళ్లాలని, ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని, అన్ని సమస్యల్ని కేంద్ర కమిటీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ఈ విధంగా కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడి చైతన్య, జిల్లా కార్యదర్శి, కుమారస్వామి, వైస్ ప్రెసిడెంట్, అన్ని శాఖల ఫోరంల అధ్యక్ష కార్యదర్శులు మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు, అన్ని యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీని త్వరగా పూర్తి చేయండి

.ఏటూరు నాగారం వద్ద స్పైస్ పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకోండి.

రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డిని కోరిన జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి



**మంగపేట జనవరి9, ప్రభాత వార్త** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రూపాయలు రెండు లక్షల వరకు రుణమాఫీ ప్రక్రియను వేగవంతం చేసి రైతులను రుణ విముక్తులను చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ యం కోదండ రెడ్డి కి జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి విజ్ఞప్తి చేశారు గురువారం నిజామాబాద్ జిల్లా కమ్మరిపల్లి పసుపు పరిశోధనా స్థానం సందర్శన కార్యక్రమంలో భాగంగా సాంబశివరెడ్డి కోదండ రెడ్డితో భేటీ అయి వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న పలు సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు రైతు రుణమాఫీ పూర్తికాక రైతాంగం అనేక ఆర్థిక కష్ట నష్టాలను ఎదుర్కొంటుందని రైతు కుటుంబాలను రుణ విముక్తులను చేసేందుకు చివరి విడత నిధులు వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు ఏటూరు నాగారం వద్ద స్పైస్ పార్క్ ఏర్పాటు చేసి సుగంధ పారిశ్రామిక వాడ ని అభివృద్ధి చేయాలని కోరారు త్వరలో ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల లో పర్యటనకు రావాలని రైతు కమిషన్ చైర్మన్ మరియు సభ్యులను సాంబశివ రెడ్డి కోరారు ఈ సందర్భంగా రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డికి సాంబశివరెడ్డి సుగంధ ద్రవ్యాలను బహూకరించారు అనంతరం తెలం గాణ స్టేట్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అవినాష్ రెడ్డిని సాంబశివరెడ్డి కలిసి గోవిందరావుపేట తెలంగాణ సీడ్ కార్పొరేషన్ ప్రాసెసింగ్ ప్లాంటు సందర్శణకు రావాలని అదేవిధంగా తెలంగాణ స్టేట్ సీడ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వరి విత్తన ఉత్పత్తి విస్తీర్ణాన్ని పెంచేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన అధికారులతో పాటు స్పైసెస్ బోర్డ్ నిజామాబాద్ డిడి సుందరేషన్ విశ్రాంత డిడి డాక్టర్ గాది లింగప్ప తదితర అధికారులతో పాటు వికాస్ అగ్రి ఫౌండేషన్ వైస్ చైర్మన్ పచ్చిపులుసు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయం

ప్రజల అభిప్రాయానికి పోలీసులు విలువ ఇస్తాం.

ఏటూరు నాగారం.ఏ ఎస్పీ..



**ప్రభాత వార్త ఏటూరు నాగారం:** తెలంగాణ పోలీస్ సేవలపై ప్రజల అబి ప్రాయం, పోలీసులు ప్రజల అభిప్రాయాన్ని విలువ ఇవ్వడం జరుగుతుంది. అనే పోస్టర్ ను ఏటూరు నాగారం సబ్ డివిజన్ కేంద్రంలో గురువారం రోజున ఏటూరు నాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఆవిష్కరించారు. డీజీపీ ఆదేశాల మేరకు ములుగు జిల్లా ఎస్పీ శబరిష్, ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ సూచనల మేరకు గురువారం రోజున ఏటూరు నాగారం సీఐ, ఎస్సై ఆధ్వర్యంలో ఏటూరు నాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ మొట్ట మొదటిసారిగా. తెలంగాణ పోలీస్. సేవలపై. ప్రజల అభిప్రాయం. సేకరణ. పోస్టర్ ను ఏఎస్పీ ఆవిష్కరించారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. పోలీసులు అందిస్తున్న సేవలుపై ప్రజల్లో నేలకొన్న అభిప్రాయాలు తెలియజేయడం కోసం. క్యూఆర్ కోడ్ ను ప్రజలకు అందుబాటులో తీసుకోవడం జరిగిందన్నారు. తమ తమ అభిప్రాయాలను. క్యూఆర్ కోడ్ ద్వారా తెలియజేయాలని సూచించారు.ప్రజా సమస్యలే పరిష్కారం ధ్యేయంగా పోలీస్ డిపార్ట్మెంట్ పనిచేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు ఏటూరు నాగారం సిఐ . అనుముల శ్రీనివాస్, ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్, వాజేడు మండలం పేరూరు ఎస్సై ఎస్ఐ గుర్రం.కృష్ణ ప్రసాద్, వెంకటాపురం సిఐ బండారి కుమార్, వాజేడు ఎస్సై ఎన్.రాజకుమార్ వెంకటాపురం ఎస్ఐ కొప్పుల తిరుపతిరావు తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# రాజుపేటలో గ్రంథాలయం ప్రారంభం



మంగపేట జనవరి9, ప్రభాతవార్త.

యంగ్ స్కాలర్స్ ఫౌండేషన్ సౌజన్యంతో ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విజ్ఞాన భాండాగారమైన గ్రంథాలయ ప్రారంభోత్సవం, ఆవిష్కరణ కార్యక్రమం గురువారం జడ్పిహెచ్ఎస్ రాజుపేట పాఠశాలలో యంగ్ స్కాలర్స్ ఫౌండేషన్ సౌజన్యంతో ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ ములుగు వారి ఆధ్వర్యంలో శ్రీ పింగళి నాగరాజు 25 వేల రూపాయల విలువైన గ్రంథాలయ పుస్తకాలు 30 కుర్చీలు, మూడు రాక్స్ (బీరువాలు) అందించే కార్యక్రమాన్ని అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ శ్రీమతి ఎర్రం సుమతి గారు, ట్రస్ట్ చైర్మన్ పింగళి నాగరాజు గారు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బానోతు బాలాజీ గారు ప్రారంభించారు. గ్రంథాలయ ఆవిష్కరణ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా అమ్మ ఆదర్శ పాఠశాల ( ఏ ఏ పీ సి) చైర్పర్సన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చైర్పర్సన్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ములుగు జిల్లాలో ఉన్న రాజుపేట పాఠశాలకు ఇంత విలువైన పుస్తక బాండాగరాన్ని అందించినందుకు ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ శ్రీ నాగరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు విజ్ఞాన సర్వస్వాన్ని వారి మెదళ్లలో లో నింపడమే ప్రధాన లక్ష్యంగా భావించి ఈ పుస్తకాలు అందించడం జరుగు తుందన్నారు. కోట్ల విలువైన ధనాన్ని అయినా అయినా కొన్ని రోజులకు తింటుంటే కరిగిపోతుంది కానీ విజ్ఞాన భాండాగారం ఎన్ని రోజులైనా ఎంతమందికి అందించిన తరగదు అనే సదుద్దేశంతో ఏజెన్సీలో అందునా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల యొక్క విజ్ఞానాన్ని వారి మేధోసంపత్తిని పెంచడం కోసమే అని తెలిపారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు మాట్లాడుతూ మా పాఠశాల మీద ఇంతటి అభిమానాన్ని విజ్ఞాన సర్వస్వాన్ని గ్రంథాలయ బండావారాన్ని అందించాలన్న చక్కటి ఆలోచనతో మంచి లక్ష్యంతో మా పాఠశాలకు విలువైన పుస్తకా లను అందించిన ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ శ్రీ నాగరాజు, యంగ్ స్కాలర్స్ ఫౌండేషన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు ఇంకా ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ దయానంద్, యోగా గురూజీ రాంబాబు, అదే విధంగా ఈ పాఠశాల విద్యార్థుల క్రమశిక్షణ వారు ఇతర టాలెంట్ టెస్ట్ లలో తమ ప్రతిభను మండల జిల్లా రాష్ట్రస్థాయిలో చూపు తున్నందుకు గాను శ్రీ అనంతుల రవి గుప్తా సామాజిక దాతృత్వ హృదయులు వేదికపై నే ఒక ప్రకటన చేశారు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షకు అవసరమైన సామాగ్రి (అనగా ప్యాడు, పెన్నులు) మరియు ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ఆర్థిక పారితోషికం ఇవ్వడం జరుగుతుందని ప్రకటించారు ఇంకా ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయ బృందం మద్దెల నాగమణి, శివ నాగేంద్ర ప్రసాద్, శనిగరపు జమున, అనుమ పావని, భూక్యమహాదేవి, దాట్ల పద్మ, వజ్జ సుజాత, డి ప్రవీణ్ కుమార్, గుండారపు శ్రీనివాస్, అల్లం శ్రీనివాస్, కే పోషన్న, బరిగల రాజన్న, చీపురు రామారావు, కారం గణేష్, రసమల సురేందర్, టి ప్రమీల తదితరులు పాల్గొన్నారు

# 11 నుండి 17వరకు టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ పరీక్షలు

జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని

**ములుగు, జనవరి 9, ప్రభాతవార్త :** ఈ నెల 11 నుండి 17వరకు జిల్లాకేంద్రంలో టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని గారు తెలిపారు. జిల్లా కేంద్రంలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు డ్రాయింగ్ లోయర్ అండ్ హయ్యర్, టైలరింగ్ ఎంబ్రాయిడింగ్లో లోయర్ అండ్ హయ్యర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు హాల్టికెట్ డౌన్లోడ్ చేసుకొని పరీక్షకు హాజరు కావాలని, పూర్తి వివరాలకు ఎసిజిఈ అప్పని జయదేవ్ సెల్ 9912342270 యందు సంప్రదించాలన్నారు.

## ఏటూరునాగారం వార్త

# పంచాయతీ కార్యదర్శి బదిలీని నిలుపుదల చేయాలి

వ్యక్తిగత స్వార్థ పరుల కోసం పార్టీని విస్మరించడం సరి కాదు

ఇద్దరు వ్యక్తుల తప్పుడు సమాచారంతో కాంగ్రెస్ పార్టీ తప్పు త్రోవ

నాయకులకు వ్యతిరేకంగా మూకుమ్మడి తీర్మాణం



**మంగపేట జనవరి9, ప్రభాతవార్త** మంగపేట మండలంలోని కమలాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శిపై ఇద్దరు జిల్లా కాంగ్రెస్ పార్టీకి చెందిన తూడి భగవాన్‌రెడ్డి, పెద్ది నర్సింహారావు హైకమాండ్‌కు తప్పుడు సమాచారం ఇచ్చి కమలా పురం గ్రామ పంచాయతీ కార్యదర్శిని బదాలీ చేయించారని దీనిని నిరశిస్తూ కమలాపురం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కమలాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి అరుణ్‌ను బదిలీ చేయవద్దని మూకుమ్మడి తీర్మాణం చేసినట్లు పేర్కొన్నారు. కార్యదర్శిని అర్థాంతరంగా ఎందుకు బదిలీ చేయాలి వచ్చిందని వారు ప్రశ్నించారు. ఇద్దరు స్వార్థ పరుల కోసం పార్టీ ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడం తగదని ఆయన బదిలీని వెంటనే నిలుపుదల చేయాలని మూకుమ్మడి తీర్మానం చేసి అధిస్టానానికి పంపుతామని తెలిపారు. ఈసందర్భంగా కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు బేవర అధ్యక్షతను అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశానికి సుమారు 100మంది కార్యకర్తలు నాయకులు హాజ రయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని అభివృది చేస్తున్న పంచాయతీ కార్యదర్శిని కారణం లేకుండా వారికి అనుకూలంగా లేడనే ఒకే ఒక్క కారణంతో తమ స్వార్థ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు అశోక్, మంత్రి సీతక్కకు తప్పు సమాచారాన్ని ఇచిచ పంచాయతీ కార్యదర్శిని బలీచేయించడం బాధాకరమన్నారు. గత 10 సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీ హయాంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదని వారు అనానఁఊ. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల అభివృద్ధి చేసుకునేందుకు హైకమాండ్ సహాకారంతో పాటు అందరి సహాకారంతో సీసీ రోడ్డులు, సైడు కాల్వాలు, నిర్మించుకునేందుకు తీర్మాణాలు, వీడీసీలు చేసుకుని పనులు తీసుకున్న వారందరూ సిమెంట్, కంకర ముడిసరుకుని కొనుగోలు చేసుకుని అదే సమయంలో నాయకుల మని చెప్పుకుంటున్న పెద్ది నర్సింహారావు, తూడి భగవాన్‌రెడ్డి అనే వ్యక్తులు కేవలం తమకు పనులను కెటాయించ లేదని అక్కసుతో గ్రామ అభివృద్ధిని అడ్డుకోవాలనే అక్కసుతో కార్యదర్శిని బదిలీ చేఏయించాలనే ఆలోచనతో మంత్రి సీతక్కకు, అధ్యక్షులు అశోక్ కి తప్పుడు సమాచారం ఇచ్చారని దానితోనే పంచాయితీ కార్యదర్శిని బదిలే చేశారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి, అశోక్ దీనిపై నిజాలు తెలుసు కోవాలని కోరారు. ఒక్క రిద్దరికీ సహకరించడం లేదని గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అందరికీ ప్రభుత్వానికి సైతం పనులు చేస్తున్నారని తెలిపారు. ఒక్క సారి కార్యదర్శి గురి ంచి తెలుసుకుని బదిలీ చేస్తే బాగుండేదని వారు తెలిపారు. ఇప్పటికైనా కార్యదర్శి బదిలీని వెంటనే నిలుపుదల చేసి పార్టీకి నష్టపరిచేలా వ్యవహరిస్తున్న ఇద్దరిపై చర్యలు తీసుకుని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.లేని పక్షంలో పార్టీ కార్యక్రమాలకు మూకుమ్మడిగా వ్యతిరేకించి కార్యక్రమాలను బహిష్కరిస్తామని వారు పేర్కొన్నారు. ఈకార్య క్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చింతా పున్నారావు, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, ఐరెడ్డి సాంబరెడ్డి, శిద్దాబత్తుల జగదీష్, నిమ్మల రాంబాబు, మాజీ ఎంపీటీసీ చింతా సురేష్, తలారి గోపాల రావు, లావుద్య శ్యాంలాల్, మహామూద్, చింత చంద్రావతి, పర్వీన్, మిర్యాల శైలజారెడ్డి, వడ్లకొండ భవాణి, మూర్తి, ఆకు అశోక్, ఆజ్మీర రాజు, పాడి చలపతి, గాజర్ల రాజు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్‌ల పునర్వ్యవస్థీకరణ

## జిల్లాలో 29కి పెరగనున్న సంఖ్య

## కొనసాగుతున్న కసరత్తు

*గూడూరు, జనవరి 9, ప్రభాతవార్త*

సహకారశాఖ పరిధిలో నిర్వహిస్తున్న ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల (పిఏసిఎస్‌లు) సంఖ్యను పెంచే దిశగా ప్రభుత్వం కసరత్తు చేపట్టింది. సహకార సంఘాల పునర్వవస్థీకరణ పేరుతో ఈ ప్రక్రియకు తెరలేపిన క్రమంలో మహబూబాబాద్ జిల్లాలో ప్రస్తుతం కొనసాగుతున్న పిఏసిఎస్‌ల సంఖ్యకు అదనంగా ఇంకెన్ని పిఏసిఎస్‌ల అవసరం ఏర్పడుతుందన్న దాని మీద ప్రతిపాదనలను సిద్దం చేసి ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలుస్తున్నది. పిఏసిఎస్‌లు ఏర్పాటైన గ్రామాలలో వాటి పరిధిలో ఉన్న రైతులందరూ ఆ సంఘ సభ్యులుగా ఉండే విధంగా ప్రస్తుతమున్న వ్యవస్థను రైతుల సంఖ్యకు అనుగుణంగా పునర్వవస్థీకరించే విధానంలో భాగంగానే ప్రభుత్వం ఈ చర్యలకు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా 18 పిఏసిఎస్‌లు కొనసాగుతుండగా వాటి పరిధిలో 104452 మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. పునర్వవస్థీకరణలో భాగంగా జిల్లాలో మరో 11 పిఏసిఎస్‌లను అదనంగా ఏర్పాటు చేయాలన్న ఆయా పిఏసిఎస్‌ల పాలకవర్గాల అభ్యర్థన మేరకు జిల్లా సహకారశాఖ ఆధ్వర్యంలో తదనుగుణంగా ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించినట్లు సమాచారం. రైతు వ్యవస్థను బలోపేతం చేసే దిశగా రైతులందరినీ వారివారి ప్రాంతాలకు చెందిన పిఏసిఎస్‌లలో సభ్యులుగా కొనసాగేలా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా చెపుతుండగా ఇందుకు అనుగుణంగానే పిఏసిఎస్‌ల సంఖ్య పెంచే దిశగా కసరత్తు కొనసాగుతోంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న సుమారు 2 లక్షల మంది రైతులను పిఏసిఎస్‌లలో సభ్యులుగా చేర్చే ప్రక్రియ జరగనుంది.

**ప్రతిపాదిత పిఏసిఎస్‌లు ఇవే.....**

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం కొనసాగుతున్న పిఏసిఎస్‌లు వాటిలో సభ్యులుగా ఉన్న రైతుల వివరాలిలా ఉన్నాయి. జిల్లాలో నెల్లికుదురు (3793), ఎర్రబెల్లిగూడెం (4609), శ్రీరామగిరి (7073), ధనసరి (4014), గూడూరు (8405), పోగుళ్లపల్లి (4435), నర్సింహులపేట (6603), మరిపెడ (8625), మహబూబాబాద్ (9182), కేసముద్రం (4446), మన్నెగూడెం (4082), తొర్రూరు (10358), కాంపల్లి (4283), బయ్యారం (9099), గుండ్రాతిమడుగు (2357), గార్ల (4271), దోర్నకల్ (3843), కురవి (4971) పిఏసిఎస్‌లు కొనసాగుతున్నాయి. కాగా వీటి పరిధిలో సభ్యులుగా ఉన్న రైతులకు పంట రుణాలు అందించే ప్రక్రియతో పాటు ఇతర సేవలను కూడా వారి దాపుల్లోకి తీసుకువెళ్లే దిశగా పునర్వవస్థీకరణకు రూపకల్పన చేస్తున్నారు. ఈ ప్రక్రియపై ఇటీవల జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమీక్షలో పిఏసిఎస్‌ల పాలకవర్గాలు కొత్త పిఏసిఎస్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు అందజేసారు. దీని ప్రకారంగా గూడూరు పిఏసిఎస్ పరిధిలో అయోధ్యాపురం, అప్పరాజుపల్లి, మరిపెడ పిఏసిఎస్ పరిధిలో చిన్నగూడూరు, కేసముద్రం పిఏసిఎస్ పరిధిలో ఇనుగుర్తి, నర్సింహులగూడెం పిఏసిఎస్ పరిధిలో దంతాలపల్లి, తొర్రూరు పిఏసిఎస్ పరిధిలో పెద్దవంగర, పోగుళ్లపల్లి పిఏసిఎస్ పరిధిలో కొత్తగూడ, గంగారం, గార్ల పిఏసిఎస్ పరిధిలో రాంపురం, బయ్యారం పిఏసిఎస్ పరిధిలో కంబాలపల్లి, కాంపల్లి పిఏసిఎస్ పరిధిలో సీరోల్‌ను నూతన పిఏసిఎస్‌లుగా ఏర్పాటుకు ప్రతిపాదించారు. దీంతో జిల్లాలో ప్రస్తుతం ఉన్న 18 పిఏసిఎస్‌లకు అదనంగా మరో 11 పిఏసిఎస్‌లు ఏర్పాటు కానున్నాయి.

**పాత పిఏసిఎస్‌లే పునరుద్దరణ....**

పిఏసిఎస్‌ల పునర్వవస్థీకరణలో భాగంగా గూడూరు మండలంలో అదనంగా ఏర్పాటు కానున్న రెండు పిఏసిఎస్‌లు గతంలో పనిచేసినవే కావడం గమనార్హం. మండలంలో పదేళ్ల కింద గూడూరుతో పాటు అప్పరాజుపల్లి, అయోధ్యాపురం పిఏసిఎస్‌లు రైతులకు సేవలందించేవి. ఆ తర్వాత అప్పరాజుపల్లి, అయోధ్యాపురం పిఏసిఎస్‌లను ఎత్తివేసి గూడూరు కేంద్రంగా ఒక్క పిఏసిఎస్‌ను మాత్రమే ఉంచారు. ప్రస్తుతం మండలంలోని 41 గ్రామపంచాయతీలతో ఈ పిఏసిఎస్ విస్తరించి ఉంది. సుమారు 20 కిలోమీటర్ల పరిధిలోని గ్రామాల నుండి ఈ పిఏసిఎస్‌లో సభ్యులుగా ఉన్న వారందరికి సేవలందించడం ఇబ్బందికరంగా ఉందని, పిఏసిఎస్ పునర్వవస్థీకరణలో భాగంగా మండలంలోని పాత పిఏసిఎస్‌లనే పునరుద్దరించాలని విజ్ఞప్తి చేస్తూ చైర్మన్ చల్ల లింగారెడ్డి, వైస్‌చైర్మన్ వేం శ్రీనివాసరెడ్డిల ఆధ్వర్యంలో పాలకవర్గమంతా ఏకగ్రీవంగా తీర్మానించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి అందజేసారు. కొత్త ప్రతిపాదనల ప్రకారం గూడూరు పిఏసిఎస్ పరిధిలోకి గూడూరు, మర్రిమిట్ట, లైన్‌తండా, బ్రాహ్మణపల్లి, ఏపూరు, భూపతిపేట, వెంగంపేట, చిన్నఎల్లాపురం, ఆదివారంపేట, సీతానాగారం, బొల్లెపెల్లి, నాయకపల్లి, రాజన్‌పల్లి, మచ్చర్ల, ఊట్ల గ్రామాలు, అప్పరాజుపల్లి పిఏసిఎస్ పరిధిలోకి అప్పరాజుపల్లి, జగన్నాయకులగూడెం, ఎఆర్‌తండా, గోవిందాపురం, దుబ్బగూడెం, దామరవంచ, చక్రతండా, బొద్దుగొండ, ఎర్రకుంటతండా, కొల్లాపురం, మట్టెవాడ, హనుమాన్‌తండా, తీగలవేణి, లక్ష్మీపురం, మాటిమీదితండా గ్రామాలు, అయోధ్యాపురం పిఏసిఎస్ పరిధిలోకి అయోధ్యాపురం, పొనుగోడు, పడమటితండా, చిర్రకుంటతండా, రాములుతండా, గాజులగట్టు, సోమ్లాతండా, మదనాపురం, గుండెంగ, రాంసింగ్‌తండా, గన్యశక్రుతండా గ్రామాలు వచ్చే విధంగా ప్రతిపాదనలు రూపొందించి ఆమోదం కొరకు అందజేసారు. ఈ క్రమంలో ప్రస్తుతం గూడూరు పిఏసిఎస్ పరిధిలో సభ్యులుగా ఉన్న 8405 మంది రైతులను విభజిస్తే గూడూరు సొసైటీలోకి 2928 మంది, అప్పరాజుపల్లి సొసైటీలోకి 2717 మంది, అయోధ్యాపురం సొసైటీలోకి 2760 మందిని సర్దుబాటు చేసే విధంగా ప్రతిపాదనలు అందజేసినట్లు పిఏసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి తెలిపారు.





# ఆ వెంచర్లకు దారి ఎలా

## -ప్లాట్ల కొనుగోలు దారుల పరిస్థితి ప్రశ్నార్థకం

*నర్సంపేట, జనవరి 9, ప్రభాతవార్త*

నర్సంపేట పట్టణంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు చేసిన మోసాలకు నిరుపేదలు బలయ్యే పరిస్థితి నెలకొన్నాయి. సంపాదనే ధ్యేయంగా గత పది సంవత్సరాల నుండి రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ భూములు అసైన్డ్ ల్యాండ్స్ పట్టా భూములు ఇలా ఇష్టారాజ్యంగా భూములు కొనుగోలు చేస్తూ వెంచర్ల పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి అడ్డగోలుగా నిరుపేదలకు ప్లాట్లు విక్రయించారు. ఈ క్రమంలో కొన్ని వెంచర్లకు దారులు లేకపోవడంతో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు ఇబ్బందులు పడే పరిస్థితులు నెలకొన్నాయి. పట్టణంలోని నెక్కొండ రోడ్డులో రెండు వెంచర్లు చేసి ప్లాట్లు విక్రయించారు. ప్రస్తుతం రెవిన్యూ మున్సిపాలిటీ అధికారులు అట్టి వెంచర్లకు పోయేందుకు నిర్మించిన దారిని బుధవారం ఫ్రెంచ్‌కొట్టారు. అధికారికంగా ఈ వెంచర్లకు దారి లేదని చెప్పడంతో ప్లాట్లు కొనుగోలు దారులు తలలు పట్టుకునే పరిస్థితి నెలకొంది. నెక్కొండ రోడ్డులో కాల్వను ఆనుకొని 2014లో సర్వే నెంబర్లు 670, 673 సర్వే నెంబర్లలో ఎకరం ఆరు గుంటలు, 671/సి, 672/సి, 672/బి, 673/ఎ, 671/బి సర్వే నెంబర్లలో పదహారు గుంటలు మొత్తం ఒక్క ఎకరం 22 గుంటలను దారులు కొట్టి ప్లాట్లు చేసి విక్రయించారు. పట్టణాన్ని ఆనుకొని ఉన్నది కదా అని గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు ఈ ప్లాట్లను కొనుగోలు చేశారు. ఇదిలా ఉండగా ఈ వెంచర్లో ఉన్నదారిని ఆసరా చేసుకొని దాని పక్కనే మరికొంత మంది రియల్ఎస్టేట్ వ్యాపారులు నాలుగు ఎకరాల 21 గుంటలలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారు. ఈ భూమి సర్వే నెంబర్లను పరిశీలిస్తే 665/ఏ/1/1, 667/ఎ/2/1, 667/ఎ/1/1, 665/ఎ/1/2/1, 667/ఎ/2/2/1, 669/1, 670, 671/బి/2, 670/ఎ/2, 670/ఎ/1/1గా ఉన్నాయి. ఇట్టి వ్యవసాయ భూమికి అన్ని రకాల అనుమతులు తీసుకొని అందమైన రోడ్లు సైడు కాల్వలు చెట్లు పెంచి ప్లాట్లుగా చేసి విక్రయించారు. పట్టణంలో ప్లాట్లు ఉందని ఎప్పుడైనా ఇళ్లు కట్టుకోవచ్చనే ధైర్యం ఉన్న కొనుగోలు దారులకు ఒక్కసారిగా షాక్ వచ్చినట్లయింది. ఈ రెండు వెంచర్లకు 30 ఫీట్ల దారి ప్రధానం కావడంతో ఆ ప్రధాన దారికి వెళ్లే క్రమంలో బీటీ రోడ్డును ఆనుకొని ఉన్న స్థలంలో అధికారులు జేసీబీతో ఫ్రెంచ్‌కొట్టి దారిలేకుండా చేశారు. ఇలా చేయడంతో తమ ప్లాట్లు దారి ఎలా అనే ప్రశ్నలు కొనుగోలు దారులు వేసుకుంటున్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అధికారం ఉన్నదనే బలంతో నాయకులు ఇష్టారాజ్యంగా వెంచర్లు చేసి అమాయకులను దోచుకున్నారనే వార్తలు వినవస్తున్నాయి. ఇప్పుడు ఈ వెంచర్లకు పోవడానికి దారి ఎలా అని వారు ఆందోళన చెందుతున్నారు. ఇదే కాకుండా పట్టణం చుట్టుపక్కల ప్రభుత్వ భూములను సైతం ఆక్రమించుకొని వెంచర్లు చేసి ప్లాట్లుగా విక్రయించిన సంఘటనలు సైతం ఉన్నాయి. ప్లాట్లు కొనుగోలు చేసిన వారి పరిస్థితి ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే.



# అధికారులతో కలెక్టర్ సమీక్ష

## - అమ్మ ఆదర్శ పాఠశాలల పెండింగ్ పనులు పూర్తిచేయాలి

## - మహిళా శక్తి క్యాంటిన్‌లు ఏర్పాటుచేయాలి

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ప్రతీ మండల కార్యాలయంలో ఇందిర మహిళా శకినత క్యాంటీన్‌లను ఏర్పాటు చేయాలని, అలాగే అమ్మ ఆదర్శ పాఠశాలల పెండింగ్‌పనులను సత్వరమే పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశించారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఇందిరా మహిళా శక్తి, స్వచ్ఛ భారత్ మిషన్, అమ్మఆదర్శ పాఠశాలల పనులు, వసతి గృహాలు, వరదలకు కొట్టుకుపోయిన పెండింగ్ పనులు, తదితర అంశాలపై అన్ని మండలాల ఎంపిడిఓలు, ఎంఈఓలు, ఎంపీఓలు, ఈఈలు, ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అమ్మఆదర్శ పాఠశాలల పనుల కింద 309 పాఠశాలలను గుర్తించగా, వాటిలో 220పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయని, మిగిలిన పాఠశాలల్లో గలపెండింగ్ పనులను వేగవంతం చేసి, సత్వరమే పూర్తిచేసి, పనుల్లో పురోగతి సాధించాలని ఆదేశించారు. అలాగే పనులకు సంబంధించిన యుటిలైజేషన్ సర్టిఫికేట్ పొందాలని, బిల్లుల చెల్లింపు నివేదికను సమర్పించాలని స్పష్టం చేశారు.

**-వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేయాలి..:**

వసతిగృహాలు, అంగన్వాడీలు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో గల మౌళిక సదుపాయాల కల్పనకు, పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని, చెత్తచెదారాన్ని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించి, నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని, దోమల బెడద లేకుండా విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రతిరోజూ ఫాగింగ్ చేయాలని, పంచాయతీ కార్యదర్శులతో ఎంఈఓలు సమావేశాలు నిర్వహించి, సమీక్షించి, దిశానిర్దేశం చేయాలని సూచించారు.

**- వరదల పెండింగ్ పనులను వేగవంతం చేయాలి..:**

వరదల కారణంగా కొట్టుకుపోయిన సీసీ రోడ్లు, లైటింగ్ పెండింగ్ పనులను వేగవంతం చేసి, వెంటనే పూర్తిచేయాలని, అందుకు సంబంధించిన బిల్లుల రికార్డులను అందించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.

**- స్వచ్ఛభారత్ మిషన్ పెండింగ్ పనులను సత్వరమే పూర్తిచేయాలి..:**

స్వచ్ఛభారత్ మిషన్‌కింద టాయిలెట్ల నిర్మాణానికి యాప్‌లో పూర్తి వివరాలతో చిత్రాలను నమోదు చేయాలని, పెండింగ్ టాయిలెట్ల నిర్మాణాల ప్రతిపాదనలు పంపించాలని, స్వచ్ఛ భారత్ మిషన్ పెండింగ్ పనులను సత్వరమే పూర్తిచేయాలని ఎంపిడిఓలను ఆదేశించారు.

**- ఇంటి, నల్లా, వాణిజ్య పన్నులను వంద శాతం సేకరించాలి..:**

ఇంటి, నల్లా, వాణిజ్య పన్నులను సమయానుగుణంగా వంద శాతం సేకరించాలని, పన్నుల సేకరణలో వేగం పెంచాలని, అలాగే వాణిజ్య, వాణిజ్యేతరుల వారీగా ట్రాకింగ్ షీట్ సరైన విధంగా నిర్వహించాలని, పంచాయతీ కార్యదర్శుల అటెండెన్స్ ను పర్యవేక్షిస్తూ, నివేదికను తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు.

**- మండల కార్యాలయాల్లో మహిళా శక్తి క్యాంటీన్‌ను ఏర్పాటు చేయాలి..:**

ఇందిరా మహిళాశక్తి పథకంకింద బ్యాంక్ లింకేజ్ 81శాతంగా ఉందని, రాష్ట్రంలో 5వస్థానంలో ఉందని, అలాగే స్త్రీనిధి కింద రికవరీలో 67శాతంగా ఉందని, రాష్ట్రంలో 17వ స్థానంలో ఉందన్నారు. రికవరీలో 120శాతం కంటే ఎక్కువగా నిర్దేశిత లక్ష్యాలవారీగా ప్రగతి సాధించాలని ఏపీఎంలను ఆదేశించారు. ఈ పథకం అమలును మొదటి ప్రాధాన్యతగా తీసుకోవాలని, అందుకు తగ్గట్లుగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, జనవరి 26లోపు ప్రతి మండలంలోని అన్ని ఎంపిడిఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలో పాడి, పశు, కోళ్ల పెంపకం వంటి గ్రౌండింగ్‌ను వందశాతం పూర్తిచేయాలని సూచించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ప్రతిమండలంలో బ్రిక్ తయారీ యూనిట్ల ఏర్పాటుకు సంబంధిత అధికారుల శిక్షణకు పంపించాలని, నీటి సంరక్షణలో భాగంగా జాతీయ నీటి పురస్కారాల నామినేషన్‌లకు ఉత్తమ గ్రామ పంచాయతీలవారీగా స్పష్టమైన, మంచిచిత్రాలను పంపించాలని తెలిపారు. అంతకుముందు ఈ అంశాలపై సంబంధిత అధికారులతో క్షుణ్ణంగా సమీక్షించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమీక్ష సమావేశంలో జెడ్పీ సీఈవో మాధురీ షా, డీఆర్డీఏ వసంత, డీఈఓ రమేష్, డీపీఓ స్వరూప, సీపీఓ పాపయ్య, ఎస్బీఎం కోఆర్డినేటర్ కరుణాకర్, బీసీ సంక్షేమశాఖ అధికారి రవీందర్, ఎస్సీ సంక్షేమశాఖ అధికారి విక్రమ్, డీఈఈలు, ఏఈఈలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వైట్ కోట్ సెరిమని వేడుకలు

### -కేయూ ఫార్మసీ డీన్ ఆచార్య గాదే సమ్మయ్య

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 9 ప్రభాతవార్త :*

తాళ్ల పద్మావతి కళాశాలలో వైట్‌కోట్ సేరీమని వేడుకకు ముఖ్యఅతిథిగా కేయూ ఫార్మసీ డీన్ ఆచార్య గాదే సమ్మయ్య హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆచార్య గాదే సమ్మయ్య మాట్లాడుతూ ఈ వేడుక ఫార్మసి వృత్తిలో అడుగుపెట్టే ప్రతి విద్యార్థిని



విద్యార్థుల కోసం వారినైతిక బాధ్యతలను గుర్తు చేస్తుందన్నారు. సేవా మానవత్వంతో ముందుకు కొనసాగాడానికి ప్రేరణను ఇచ్చే ప్రత్యేక కార్యక్రమం అని చెప్పారు. మానసిక ఒత్తిడికి గురికాకుండా విద్యార్థిని విద్యార్థులు చదువుపై దృష్టి సాధించాలన్నారు. ఫార్మసీ కోర్సు వృత్తి విద్యాకోర్సు 50శాతం థియరీ 50శాతంప్రాక్టికల్ చదవాల్సి ఉంటుంది కనుక విద్యార్థులు శ్రద్ధతో ప్రాక్టికల్స్ చేస్తూ థియరీలో మంచి పట్టుసాధించి సైంటిఫిక్ విధానాన్ని అలవరచుకొని క్రొత్త మందులను కనుక్కోవడానికి విద్యార్థులు కృషి చెయ్యాలని కోరారు. వైట్‌కోట్, ఫార్మసీ సింబల్ అనేది సింబల్ ఆఫ్ ఫార్మసీ అని ఆత్మస్థైర్యాన్ని సెల్ఫ్‌ఎంప్లాయిమెంట్‌ను, జీవితం మీద నమ్మకాన్ని సమాజంలో నిలదొక్కుకోవడానికి ఉపయోగప డుతు ందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ తాళ్ల మల్లేశం,తాళ్ల వరుణ్, తాళ్ల వైష్ణవి, డా.బేతి శ్రీనివాస్, డా.సురేందర్, డా.మాధవి, డా.రమ్యకృష్ణ, డా.జోష్ణ,అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్ట్సకళాశాలలో మొక్కలు నాటిన కేయూ ఊపకులపతి

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 9 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎంబీఏ భాగం ప్రాంగణంలో గురువారం వన మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్‌రెడ్డి, రిజిస్టార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఉపకులపతి ప్రొఫెసర్ ప్రతాప రెడ్డి మాట్లాడుతూ రోజురోజుకు తరిగిపోతున్న అడవులను పరిరక్షించాల్సిన



బాధ్యత మనందరిపై ఉన్నదని, చెట్లు లేకపోవడం వల్లనే పర్యావరణ కాలుష్యం పెరిగిపోతుందని, విద్యార్థులు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్టర్ ప్రొఫెసర్ మల్లారెడ్డి మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను పెంపొందించుటకు బాధ్యతహితంగా ఉండాలన్నారు. ప్రొఫెసర్ జ్యోతి మాట్లాడుతూ కళాశాలలో పచ్చదనం పరిశుభ్రత పెంపొందించుటకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామని కళాశాల ప్రాంగణంలో కాళీ ప్రదేశంలో మొక్కలు నాటి వాటి పెంపుదలకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్, కళాశాల అధ్యాపకులు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ గిరి ప్రసాద్, డాక్టర్ స్వామి, డాక్టర్ సురేష్, డాక్టర్ కనకయ్య, డాక్టర్ ఓ రవీందర్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సుచరిత, డాక్టర్ శ్రీలత, డాక్టర్ సాహితి, డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ సునీత డాక్టర్ మయూరి, బోధ నేతర సిబ్బంది రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యాయవిభాగ పాఠ్యప్రణాళిక అధ్యక్షులుగా డాక్టర్ సుదర్శన్

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 9 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ న్యాయవిభాగ పాఠ్యప్రణాళిక అధ్యక్షులుగా డాక్టర్ ఎన్.సుదర్శన్‌ను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ఉత్తర్వులు జారిచేశారు. డాక్టర్ సుదర్శన్ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాపరెడ్డి నుంచి ఉత్తర్వులు అందుకున్నారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ సుదర్శన్‌ను అభినందించారు.

## వ్యాయామ విద్యలో ప్రభాకర్‌కు డాక్టరేట్

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 9 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగ పరిశోధకుడు బి. ప్రభాకర్‌కు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ ప్రభాకర్ ఎ స్టడీ అన్ ఎఫెక్ట్ అఫ్ సర్క్యూట్ ట్రైనింగ్ ఆన్ వేరియాస్ స్కిల్స్ అఫ్ కబడ్డి ప్లేయర్స్ అఫ్





వరంగల్ అనే అంశంపై విశ్రాంత ఆచార్యులు ఆచార్య పి.రమేష్ రెడ్డి పర్యవేక్షణలో పూర్తిచేశారు. సిద్దాపూర్ గ్రామానికి చెందినా డాక్టర్ బి.ప్రభాకర్ ప్రస్తుతం వరంగల్ ఎల్.బి. కాలేజీ వ్యాయమ అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ బి. ప్రభాకర్‌ను అభినందించారు.

**- వ్యాయామ విద్యలో కుమారస్వామికి డాక్టరేట్...:**

కాకతీయ విశ్వవిద్యాలయ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగ పరిశోధకుడు ఎస్.కుమారస్వామికి విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ ఎస్.కుమారస్వామి ఎ స్టడీ ఆన్ ఎఫెక్ట్ అఫ్ పోలిమెట్రిక్ ట్రైనింగ్ ఆన్ సెలెక్టెడ్ మోటార్ ఫిట్నెస్ అండ్ సైకలాజికల్ వేరియబుల్స్ అఫ్ కబడ్డి ప్లేయర్స్ అనే అంశంపై విశ్రాంత ఆచార్యులు ఆచార్య పి.రమేష్‌రెడ్డి పర్యవేక్షణలో పూర్తి చేశారు. మడికొండ గ్రామానికి చెందినా డాక్టర్ ఎస్.కుమారస్వామి ప్రస్తుతం విశ్వవిద్యాలయ వ్యాయమ కళాశాలలో ఒప్పంద అధ్యాపకులుగా పని చేస్తున్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ ఎస్.కుమారస్వామిని అభినందించారు.

## యువతకు స్ఫూర్తి స్వామివివేకానంద

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 9 ప్రభాతవార్త :*

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ కేయూ శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జువాలజీ సెమినార్ హాల్లో "భారతీయత వివేకానంద దార్శనికత" అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ" దేశ సంస్కృతిని కాపాడవలసిన బాధ్యత విద్యార్థులపై యువతపై ఎంతగానో ఉన్నదన్నారు. అదేవిధంగా యువతకు ఆదర్శంగా నిలిచిన స్వామి వివేకానంద ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు రావాలన్నారు. భారతీయ సాంస్కృతిని ప్రపంచానికి చాటిన గొప్పవ్యక్తి స్వామి వివేకానందఅన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయి, సెక్రెటరీ శివ,చెట్ల సతీష్, అంబాల కిరణ్,గట్టు ప్రశాంత్, పూజ, హరికృష్ణ, సాయి ప్రియ, ఎలేంద్ర, అఖిల్, ఈశ్వర్, రాజు, ఫణీంద్ర, అభి, మల్లేష్, రాజుకుమార్, భార్గవ్ పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.




## చిన్నారికి ఆశీర్వాదం

*నడికూడ,జనవరి 9,ప్రభాతవార్త:*

నడికూడ మండల కేంద్రంలో మోకిడి రాజుకుమార్‌ప్రియాంక పుత్రిక యశ్విత నూతన వస్త్రఫలపుష్పాలంకరణ కార్యక్రమానికి నడికూడ మండలం ఆరె కుల సంక్షేమ సంఘం నాయకులు హజరయి చిన్నారి యశ్వితను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో రైతు సంక్షేమ సంఘం నాయకుడు వరికెల కిషన్ రావు , అరెకుల సంక్షేమ సంఘం నడికూడ మండల అధ్యక్షుడు లోకటి నగేష్, శ్రీదర్ తదితరులు ఉన్నారు.




## తిలక్ మరణం టి బ్ల్యూ జె ఎఫ్ కు తీరని లోటు

### టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దయాసాగర్

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*

సీనియర్ జర్నలిస్ట్, టి డబ్ల్యూ జె ఎఫ్ హనుమకొండ జిల్లా శాఖ కోశాధికారి తిలక్ మరణం టి డబ్ల్యూ జేఎఫ్ యూనియన్ కు తీరని లోటని టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, ఉపాధ్యక్షులు



వల్లాల జగన్, హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్షులు టీవీ రాజు గౌడ్ అన్నారు. గురువారం దివంగత తిలక్ దశదినకర్మ సందర్భంగా ఆయన స్వగ్రామం శాయంపేటలో అతని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిలక్ జర్నలిస్టుగా అనేక ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లే విధంగా వార్తలు రాసి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే వారని అన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ హనుమకొండ జిల్లా శాఖ కోశాధికారిగా ఉండి యూనియన్ బలోపేతానికి కూడా తన వంతు కృషి చేశారని అన్నారు. తిలక్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ జె ఎఫ్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్, వరంగల్ జిల్లా అధ్యక్షులు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన హోంగార్డ్ ను సత్కరించిన సిపి

*వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త*

సుధీర్ఘ కాలం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో హోంగార్డ్ విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన హోం గార్డ్ పురుషోత్తంను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ గురువారం వరంగల్ పోలీస్ కమిషనరేట్




క్యాంప్ కార్యక్రమంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవి విరమణ చేసిన పురుషోత్తం భవిష్యత్ లో ఆరోగ్య పట్ల శ్రద్ద వహించాలని పదవి విరమణ అనంతరం సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ సురేష్ కుమార్, ఏసీపీ నాగయ్య, ఆర్. ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.



# నేడు వైకుంఠ దైవదర్శనం..

## ముస్తాబైన బుగులు వేంకన్నస్వామి ఆలయం

*చిల్పూర్, జనవరి 9 (ప్రభాతవార్త) :*

చిల్పూర్ మండలకేంద్రంలో అత్యంత వైభవంగా ఉన్న మినీ రెండో తిరుపతికేంద్రంగా ఏర్పడిన శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో అత్యంత వైభవంగా భక్తులు వైకుంఠ దైవదర్శనం చేసుకునేందుకు గాను ఆలయ అర్చకులు ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నారు. శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్బంగా ఉత్తరద్వార దర్శనం సందర్బంగా అర్చకుల ప్రత్యేకపూజలతోపాటు భక్తుల దర్శనార్థం ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు.

**- ఆలయ పురాణ వివరాలు..:**

శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి తన వివాహం వైభవంగా జరుపుకోవడంకోసం కుబేరుని వద్ద అప్పుతీసుకున్నారని, ఆ అప్పు తీర్చలేక స్వామివారు గుబులు (బుగులు) చెందేవాడని, కుబేరుడుని అప్పు తీర్చలేను అని బాధతో చిల్పూర్‌గుట్టకూ వచ్చి గుహలలో తపస్సు చేసేవాడని పురాణాలు చెబుతున్నాయి. అప్పుతీర్చలేక బుగులుతో ఉండడం వల్ల, బుగులు వేంకటేశ్వరస్వామి అని పేరు రూపొందించడం జరిగిందని నానుడి. కాగా, 1400ఏళ్ల కిందటనే స్వామివారు కాలుమోపినట్టు చెబుతుంటారు. గుహలో దాచుకున్న స్వామివారిని ఋషులు పూజించేవారని, 14వ శతాబ్దంలో స్వామివారి పాదాలు విడిచి పాదాలగుండు వద్ద ఆలయం నిర్మించారు. భక్తులరాక పెరగడంతో 1999లో శ్రీమన్నారాయణ రామునుజ చిన్నిజీయర్ స్వామి చేతులమీదుగా విగ్రహ ప్రతిష్ట చేయడం జరిగింది. శ్రీ వైష్ణవ సంప్రదాయాలతో నిత్యంపూజలు అందుకుంటున్న శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి భక్తులకు కోరినకోరికలు తీర్చే కొంగుబంగారంగా ఈ ప్రాంతం నెలకొందని పురాణాల ద్వారా తెలుస్తుంది. కొండమీది గృహప్రాంతంలో స్వామివారి పాదాలు ఏర్పడ్డాయి. పాదాలు ఉన్నచోటును పాదాలగుండు అని పేరుగా రూపొందించడం జరిగిందని, పురాణాల్లో పాదాలు ఉన్నదగ్గర అఖండ దీపం వెలిగించేవారని, ఈ ఆలయంలో స్వామివారిని దర్శించి ఆలయం ఉన్నటువంటి అఖండ దీపంలో నూనెవేసి దీపంవెలిగిస్తే ఆర్థిక ఇబ్బందులు తొలగిపోయి రుణబాధలు తీరుతాయని భక్తులు భావిస్తుంటారు. రెండవ తిరుపతిగా ప్రసిద్దిగాంచిన చిల్పూర్ గుట్ట పుణ్యక్షేత్రం రాష్ట్రంలో రెండో తిరుపతిగా పేరుగాంచింది. జనగామ జిల్లాలోని చిల్పూర్‌మండలంలో ప్రసిద్దిగాంచిన పుణ్యక్షేత్రంగా శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంగా పేరుగాంచింది.

**-ప్రతీయేటా కన్నుల పండుగ బ్రహ్మోత్సవాల..: అంగరంగ వార కల్యాణాలు..:**

ప్రతీయేటా స్వామివారికి బ్రహ్మోత్సవాలు అంగరంగ నిర్వహించడం జరుగుతుంది. వారం రోజులపాటు స్వామివారి ఆలయంలో కన్నుల పండువగా నెలకొనడం జరుగుతుంది. స్వామివారి నామకరణంతో మార్మోగుతుంది. పడమర ఉత్తరదీక్ష వస్త్రధారణ వెంకట దారణ, ఉత్తరణ తోరణ, పథకపూజ, స్వామివారి కళ్యాణం, అష్టదళ పద్మనాథపూజ, మహాపూర్ణ హారతి మొదలైన పూజలతో అంగరంగ వైభవంగా స్వామివారికి అర్చకులు అత్యంత వైభవంగా పూజలను నిర్వహిస్తారు.

**- భక్తులకు ఇబ్బంది కలగకుండా సకల సౌకర్యాలు..:**

బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భక్తులకు సకలవిధాల సౌకర్యాలతో ఏర్పాటు చేయడం జరుగుతుంది. భక్తులకు వేచి ఉండడానికి అందుబాటులో రూములు, ఇతర సామాగ్రితో దుకాణాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. హైదరాబాద్ నగరానికి కేవలం120 కిలోమీటర్లు వరంగల్ జిల్లా కేంద్రానికి సుమారు 30కిలోమీటర్లు స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రానికి 10కిలోమీటర్ల దూరంలో హైదరాబాద్, వరంగల్ ప్రధాన జాతీయ రహదారిపై చిన్నపెండ్యాలలో స్వామివారి ముఖద్వారం నుంచి ఐదుకిలోమీటర్ల దూరంలో ఈ ఆలయానికి ముఖ్యంగాఆర్టిసి బస్సు సౌకర్యంగా ప్రైవేట్ వాహనాలు, ఇతర వాహనాల్లో రావడం జరుగుతుంది. వచ్చిన భక్తులకు తాగునీటి సౌకర్యాలు, వైద్య శిబిరాలు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుంది.

**- సందర్శకులు ఆకట్టుకునేలా పునర్నిర్మాణ పనులు..:**

చిల్పూరుగుట్టకు వచ్చే భక్తులను ఆకర్శించే విధంగా గుట్ట వైభోగం, భక్తులకు ఆహ్లాదకరంగా పెంపొందుతుంది. గుట్ట దగ్గర ఉన్నటువంటి కోతులు, పచ్చటి వాతావరణంతో భక్తులను సంతోషకరంగా చేస్తుంది. భక్తులకు పచ్చటి వాతావరణంతో ఒకరాయిపై మరోరాయి పెట్టినట్టుగా అద్భుతంగా కనురెప్పలకు ఆనందాన్ని కలిగిస్తుంది.


**-భక్తుల సౌకర్యాల ఏర్పాటుకు సన్నద్ధం..:** ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు

మొదటిసారి చైర్మన్గా అయినప్పటినుండి బుగులు వెంకటేశ్వరస్వామికి ఎంతో పెట్టుబడితో ఆలయాన్ని తీర్చి దిద్దుతున్నాం. అంతకుముందు గుట్టపైన పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధర్మకర్తలతో కలిసి ఏర్పాట్లు చేసుకుంటూ గదులు అందుబాటు ధరలలో ఏర్పాటు చేయడం జరిగింది.

**- భక్తులకు వసతుల ఏర్పాట్లు..: ఈఓ లక్ష్మీప్రసన్న**

ధనుర్మాస ఉత్సవాల్లో ముఖ్యమైంది వైకుంఠద్వార దర్శనం కావున ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయంవద్ద అన్ని వసతులు కల్పిస్తూ, భక్తులకు అందుబాటులో ఉండి అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నాం. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గతనెల 16నుంచి ఈనెల 14వ తేదీవరకు ఆలయంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ముఖ్యమైనది వైకుంఠ ద్వారదర్శనం ఈ దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని, అందుకు కావాల్సిన ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.





## గురుకులాల్లో ప్రవేశపరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*జనగామటౌన్, జనవరి 9 (ప్రభాతవార్త) :*

గురుకులాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కోటాలో ఉన్న అర్హత వేల సీట్లకు ప్రవేశపరీక్ష కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం 5వ తరగతి ప్రవేశాలు, టీజీఎస్డబ్ల్యూఆర్ఈఐఎస్ గౌలిదొడ్డి, అలుగునూరు సీఓఈలలో 9వ తరగతి ప్రవేశాలు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6తరగతి నుంచి 9వ తరగతుల్లో ఖాళీలకొరకు ప్రవేశాలు ఉన్నాయని, అలాగే టీజీటీడబ్ల్యూ ఆర్ఈఐఎస్ ఖమ్మం, పరిగి ఎస్ఓఈలలో 8వ తరగతి ప్రవేశాలు, టీజీఎస్డబ్ల్యూఆర్ఈఐఎస్ రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్‌ఆర్ట్స్ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాలకు 2025-26 విద్యాసంవత్సరానికి గాను కామన్ ప్రవేశ పరీక్షకు (ఇంగ్లీషు మీడియం) జిల్లా నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా పేర్కొన్నారు. దరఖాస్తులను వెబ్సైట్ ద్వారా ఆన్లైన్‌లో మాత్రమే సమర్పించాలన్నారు. అలాగే దరఖాస్తులకు చివరితేదీ వచ్చే నెల ఫిబ్రవరి1 అని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23వ తేదిన ఉంటుందని తెలిపారు. దరఖాస్తు చేసుకొనుటకు కులము, ఆదాయం ధ్రువపత్రాలతోపాటు ఆధార్ కార్డు, పుట్టిన తేదీ ధ్రువపత్రంతో పాటు ఫోటోలు జతపర్చాలన్నారు. కాగా, సర్టిఫికెట్స్ సత్వర జారీకోసం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉంటుందని, ఈ సహాయ కేంద్రం 9052308621 నంబర్ లో సంప్రదించాలని కలెక్టర్ కోరారు.



## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## భూసేకరణ పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

**- ఉమ్మడి వరంగల్‌జిల్లా ప్రత్యేక అధికారి వినయ్‌కృష్ణారెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

భూసేకరణ రిహాబిలిటేషన్ అండ్ రీసెటిల్మెంట్ అథారిటీ కింద ఉన్న పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి, ఆర్ అండ్ ఆర్ కమిషనర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి ఆదేశించారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేకఅధికారి, ఆర్ఆర్ కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి జిల్లాకు సంబంధించిన భూసేకరణలో భాగంగా ఆర్ అండ్ ఆర్ (రిహాబిలిటేషన్ అండ్ రీసెటిల్మెంట్) అథారిటీ కింద పెండింగ్ పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రత్యేకఅధికారి, ఆర్ ఆర్ కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలోని చర్లతండా, సత్యనారాయణపురం గ్రామాల్లో ఆర్ ఆర్ సెంటర్‌కింద పెండింగ్‌లో ఉన్న భూముల చదునుపనులను వేగవంతంచేసి, వారంలోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని దేశాయ్‌తండా గ్రామంలో కూలీలకు పెండింగ్‌లో గల 50శాతం బిల్లుల టోకెన్ నంబర్‌తో వెంటనే నివేదికను సమర్పించాలని ఆర్డీఓకు సూచించారు. అదేవిధంగా భూసేకరణలో భాగంగా ఆర్ఆర్ కింద గల భూముల ఆమోదానికి సత్వరమే ప్రతిపాదనలు పంపించాలని, సంబంధిత హక్కుపత్రాలను ఆన్లైన్‌లో నమోదు చేయాలని, సీసీరోడ్స్, తాగునీరు తదితర మౌళికవసతుల కల్పనకు భూసేకరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని, అందుకు అనుగుణంగా ప్రతిపాదనలు చేసి, టెండర్‌లకు పిలవాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఘనపూర్ ఆర్డీవో వెంకన్న, యూనిట్ 1,2 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్‌నాయక్, ఏడీ సర్వే అండ్ లాండ్స్ మన్యంకొండ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, నీటి పారుదలశాఖ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## హైమాస్ట్ లైట్లు ప్రారంభం

*తరిగొప్పుల, జనవరి 9 (ప్రభాతవార్త) :*

గ్రామాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మండలఅధ్యక్షుడు వగలబోయిన యాదగిరి అన్నారు. మండలకేంద్రంలోని బొంతగట్టునాగారం గ్రామంలో గురువారం ఎంపి నిధులతో హైమాస్ట్ లైట్లు ప్రారంభించిన అనంతరం యాదగిరి మాట్లాడుతూ అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌పార్టీ తోనే సాధ్యమని గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, గ్రామంలో సిసి రోడ్లు, పాఠశాల ప్రహరీ, మహిళా కమ్యూనిటీ భవనం తదితర నిర్మాణ పనులు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి సహకారంతో త్వరలోనే నిర్మాణం జరుగుతుందని, రైతును రాజు చేసే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల నాయకులతోపాటు, గ్రామశాఖ అధ్యక్షుడు ఎదునూరి నరసింహులు, నామ్ శ్రీనివాస్, నాంబాలయ్య, బైరి శ్రీనివాస్, దోకివెంకన్న, వీరమల్లయ్య, రవికుమార్, ఎల్లయ్య, యాదగిరి,నవీన్, కోడం లక్ష్మీ, మన్నెక్క, నాం సుమలత, సుంకరి మంజుల తదితరులు పాల్గొన్నారు.



## యూజీసీ మార్గదర్శకాలను రద్దు చేయాలి

నర్సంపేట, జనవరి 9, (ప్రభాతవార్త)

యూజీసీ మార్గదర్శకాలను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ డిమాండ్ చేశారు. గురువారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ కేంద్రంలో ప్రైవేటు కళాశాల ముందు యూజీసీ మార్గదర్శకాల పత్రాలను దగ్ధం చేసి నరసన తెలిపారు. అనంతరం ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ తీసుకువచ్చిన డ్రాఫ్ట్ యూనివర్సిటీ గ్రాంట్ కమీషన్(విశ్వ విద్యాలయాలు, కళాశాలల్లో ఉపాధ్యాయులు అకాడమిక్ సిబ్బంది నియామకం, ప్రమోషన్ కోసం కనీసం అర్హతలు, ఉన్నత విద్యలో ప్రమాణాల నిర్వాహణ కోసం చర్యలు) నిబంధనలు 2025ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో మొదటి గేటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్ మంద శ్రీకాంత్‌లు మాట్లాడుతూ ఇప్పటికే దేశంలో ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంలో ఉన్న పలు రాష్ట్రాల్లో గవర్నర్లతో విశ్వవిద్యాలయాల నిర్వాహణ వారి జోక్యం ఇబ్బందికరంగా మారిందని రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను కాలరాస్తు కేంద్ర ప్రభుత్వం ఏకదాటిగా అధికారాల కేంద్రీకరణకై తీసుకువచ్చిన ఈ ముసాయిదా ఫెడరిజాన్ని దెబ్బతీస్తుందని అలాగే కొత్త ముసాయిదా నిబంధనలు మొదటి సారిగా పరిశ్రమ నిపుణులు, ప్రభుత్వ రంగ అనుభవజ్ఞులను పాత్ర కోసం పరిగణించటానికి అనుమతిస్తున్నాయని ఇది విద్యావేత్తలను ప్రత్యేకంగా నియమించే దీర్ఘకాల అభ్యాసం నుండి వైదొలిగినట్లు సూచిస్తుందన్నారు. విద్యారంగంలో కార్పొరేట్ సంస్కృతిని పరిచయం చేస్తుందన్నారు. ఇది కోర్ డిసిప్లిన్‌లో స్పెషలైజేషన్‌ను తొలగించడం ద్వారా అధ్యాపకులు నాణ్యతను భారీగా తగ్గించడం, రిక్రూట్‌మెంట్ స్వభావంలో ఆత్మాశ్రయమైన ఎంపిక కమిటీకి వంద శాతం వెయిటేజీని ఇస్తుందన్నారు. అకాడమిక్ అర్హత పరిశోధన ప్రచురణలు బోధనా అనుభవానికి ఎటువంటి క్రెడిట్ ఇవ్వదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మల్లికార్జున్, గంట అనిల్, బుర్ర చందు, కంచ అఖిల్, బోళ్ల రాకేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## అనుమతి లేని గృహాలను కూల్చి వేయండి

### -లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసునాయక్

నర్సంపేట, జనవరి 9, (ప్రభాతవార్త)

రాజుపేట ఏజెన్సీ ఏరియాలో పరిమిషన్ లేని గృహాలను కూల్చి వేయాలని కట్టడాలను వెంచర్లలను తక్షణమే నిలిపి వేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసునాయక్ అన్నారు. గురువారం ఏటూరునాగారం ఐటీడీఏ పరిధిలో నర్సంపేట మండలం రాజుపేట ఏజెన్సీ గ్రామపంచాయతీ పరిధిలోని వందల ఎకరాలలో ఏజెన్సీ చట్టాలు 1/70 చట్టం పిసా చట్టాలను తుంగలో తొక్కుతూ యదేచ్చగా గిరిజనేతరులు గ్రామ సభ తీర్మానం లేకుండా గ్రామ పంచాయతీ పర్మిషన్ లేకుండా నిర్మాణం చేసిన గృహాలను కట్టడాలు వెంటనే డిస్మెంటల్ చేయాలని ప్రభుత్వాధికారులను డిమాండ్ చేస్తున్నామన్నారు. వెంచర్స్ లేఔట్ చేస్తున్నారు. ఏజెన్సీ చట్టాలలో గిరిజనేతరులు క్రయ విక్రయాలు వెంచర్స్ చేయరాదని భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 244(1) క్లాస్ వన్ ప్రకారం నిబంధనలు ఉన్న వాటిని ప్రభుత్వ అధికారులు డబ్బులు సంపాదనే ధ్యేయంగా ఎవరికి తోచినట్లు వారికి పర్మిషన్లు ఇస్తూ ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కి నీరుగారుస్తున్నారు. ఏజెన్సీ ఏరియాలో భూములను గిరిజనులు గిరిజనులకే అమ్మాలని గిరిజనులే కొనాలని చట్టం చెబుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాటోతు బీమ్లానాయక్, జాటోతు బందారం నాయక్, మాజీ సర్పంచ్ కుర్ర రాజునాయక్, అజ్మీర యాకుబ్‌నాయక్, దప్పు శేఖర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -జిల్లా వైద్యాధికారి సాంబశివరావు

నల్లబెల్లి, జనవరి 9, (ప్రభాతవార్త)

చలికాలం సీజన్‌లో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి.సాంబశివరావు పేర్కొన్నారు. మండలంలోని మేడపల్లి, నల్లబెల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలను ఆయన గురువారం సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ప్రజలకు అందించాల్సి న సేవల గురించి, సమయపాలన గురించి సిబ్బందికి వివరించారు. సాధారణంగా చలికాలంలో చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటారని ఆయన గుర్తు చేశారు. తరుచూ ముక్కు కారడం, ఆస్తమా, శ్వాసకోశ వ్యాధులు గుండెపోటు చర్మ సంబంధిత వ్యాధులు చలికాలం ఎక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు. ఇలాంటి సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి జాగ్రత్తలకు సంబంధించిన విషయాలను ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని ఆయన సిబ్బందికి ఆదేశించారు. హెచ్ఎంపివి వైరస్ పట్ల ప్రజలు భయం వీడి జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ వైద్యశాలలో డెలవరీ ఎక్కువ అయ్యే విధంగా చూడాలన్నారు. అదేవిధంగా శిశు సంరక్షణ కోసం వ్యాధి నిరోధక టీకాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవీందర్, ప్రాథమిక వైద్యాధికారులు ఆచార్య, అనిల్‌కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలను నిర్మూలించాలి

దుగ్గొండి, జనవరి 9, (ప్రభాతవార్త)

బాల్య వివాహాలను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని సఖీ సెంటర్ లీగల్ కౌన్సిలర్ శోభరాణి అన్నారు. మండలంలోని నాచినపల్లి గ్రామంలో గురువారం సఖీ సెంటర్ వరంగల్ ఆధ్వర్యంలో మహిళ సంఘాలకు హక్కుల రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నపిల్లలను పనిలో పెట్టుకోవద్దన్నారు. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించారు. మహిళలు ఆపదలో ఉన్నప్పుడు హెల్ప్‌లైన్ 181 కాల్ చేయాలన్నారు. గృహహింస, వరకట్న వేధింపులు, లైంగిక వేధింపులు ఉన్న వెంటనే హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలన్నారు. బాలల రక్షణ చట్టాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో కేస్ వర్కర్ తిర్మళ, మహిళలు పాల్గొన్నారు.



## పాపయ్యపేట హైస్కూల్‌లో రంగవల్లి పోటీలు

చెన్నారావుపేట, జనవరి 9, (ప్రభాతవార్త)

మండలంలోని పాపయ్యపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం రంగవల్లిక పోటీలు నిర్వహించారు. స్థానిక ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోటీల్లో విద్యార్థినీలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఇందులో ఏడవ తరగతి విద్యార్థిని చైత్రిక స్నేహిత మొదటి స్థానంలో నిలిచి బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటీల్లో పాల్గొనడం వల్ల బాలికల్లో సృజనాత్మకత పెంపొందుతుందన్నారు. పాఠశాల స్థాయి నుండి విద్యార్థినీలు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## వెనుకబడిన విద్యార్థుల పట్ల శ్రద్ధపెట్టాలి

చెన్నారావుపేట, జనవరి 9, (ప్రభాతవార్త)

చదువుల్లో వెనుకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలని మండల స్పెషల్ ఆఫీసర్ డా.బాలకృష్ణ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకులంలో విద్యార్థులకు గురువారం నోట్‌పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు డిక్షనరీ చార్జింగ్ లైట్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా చదువుల పట్ల దృష్టి పెట్టాలన్నారు. ఇందుకు ఉపాధ్యాయులు సైతం ప్రతి విద్యార్థిని గమనిస్తూ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున పోటీతత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. అలాగే చదువులతో పాటు పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీవాణి, ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## బాలికల హాస్టల్‌కు కిచెన్ వంటసామాగ్రి అందజేత

చెన్నారావుపేట, జనవరి 9, (ప్రభాతవార్త)

మండలంలోని అమీనాబాద్ మోడల్‌స్కూల్ హాస్టల్‌కు దాత వంట సామాగ్రిని అందించారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని జల్లి గ్రామానికి చెందిన సొసైటి వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి తమ తల్లిదండ్రులైన స్వర్గీయ తొగరు విజయ గోవర్ధన్‌రెడ్డిల జ్ఞాపకార్థం బాలికల హాస్టల్‌కు కిచెన్ సామాగ్రి అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తూ దాతకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలానే పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి, కే.స్రవంతి, ఏఎన్ఎం రోజ, స్థానిక నాయకులు బుర్రి మోహన్, వంగపండ్ల చిన్న రాజు, మండల భాస్కర్, మేడి సుధాకర్, అశోక్‌రెడ్డి, మల్లాడి వీరారెడ్డి, బేతి రజాకర్ తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త

# మావోయిస్టు కుటుంబానికి ఎస్పీ కిరణ్ ఖరే పరామర్శ

*భూపాలపల్లి క్రైమ్, జనవరి 9, ప్రభాతవార్త:*



గత 30 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు నేత మచ్చ సోమయ్య సమ్మయ్య కుటుంబాన్ని జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ గురువారం సందర్శించారు. భూపాలపల్లి మండలం పంబాపూర్ గ్రామానికి చెందిన అజ్ఞాత మావోయిస్టు, మచ్చ సోమయ్య, ఇంటికి వెళ్లి ఆయన భార్య సుగుణమ్మకు దుప్పట్లు, మెడికల్ కిట్, నిత్యవసర వస్తువుల సరుకులను ఎస్పి గారు అందజేసి, అజ్ఞాత మావోయిస్టు కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి, వారి జీవనోపాధి, కుటుంబ పరిస్థితి, కుటుంబ నేపథ్యం, పిల్లల పరిస్థితి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సోమయ్య కుటుంబ సభ్యులకు ఏలాంటి సమస్యలు ఎదురైన అవసరమైన వైద్య చికిత్సలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎస్పీ కిరణ్ ఖరే గారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే గారు మాట్లాడుతూ.. మచ్చ సోమయ్య సమ్మయ్య అడవి వీడి జనంలోకి రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ పోలీసుల నిఘా పటిష్ఠంగా ఉందని, ఇప్పటికే తెలంగాణకు చెందిన అనేక మంది మావోయిస్టులు ఎన్కౌంటర్ లలో హతమయ్యారని అన్నారు. అజ్ఞాత జీవితం గడుపుతున్న మావోయిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, సోమయ్య ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిస్తే, ఆయనపై ఉన్న రివార్డ్ మరియు ప్రభుత్వం నుంచి అనేక ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని ఎస్పి గారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పి బోనాల కిషన్, భూపాలపల్లి డిఎస్పి ఏ. సంపత్ రావు, సిఐ నరేష్ కుమార్, ఎస్సైలు సుధాకర్, రమేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

*దుగ్గొండి, జనవరి 9, ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నర్సంపేట ఆర్‌బిఎస్‌కే డాక్టర్ రవీందర్ అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మగాంధీ జ్యోతిబాపులే గురుకుల పాఠశాలలో గురువారం ఆర్‌బిఎస్‌కే ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముందుగా 230మంది విద్యార్థులకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేశారు. విద్యార్థులకు రక్తపూత పరీక్షలు హిమోగ్లోబిన్ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గొంతు వాపు రాకుండా అయోడైజెడ్ ఉప్పు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఓదెల మల్లయ్య, డాక్టర్ మృదుల, వైస్ ప్రిన్సిపాల్ చల్ల సతీష్, ఏఎన్ఎం దివ్య, ఫార్మసిస్ట్ అన్నపూర్ణ, హెల్త్ సూపర్వైజర్ శారద తదితరులు పాల్గొన్నారు.




## రైతులకు పీఎస్‌బిపై 50శాతం సబ్సీడీ

*నల్లబెల్లి, జనవరి 9, ప్రభాతవార్త*




జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం కింద డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ వారు అందించే నేలలోని బాస్వరాన్ని కరిగించి మొక్కలకు అందించే పిఎస్‌బిని 50శాతం సబ్సిడీపై వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందజేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి బి.రజిత పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టారు. అసలు ధర ఒక కిలో ప్యాకెట్ ధర రూ.40 ఉండగా రాయితీపై రైతులు 20రూపాయలకే పొందవచ్చునన్నారు. ఇలాంటి జీవన ఎరువు అవసరం ఉన్న రైతులు రైతు వేదిక నల్లబెల్లిలో సంప్రదించి పొందవచ్చునని ఆమె పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగపరుచుకొని భూసారాన్ని పెంచుకొని ఆయా పంటలలోని అధిక దిగుబడులు సాధించాలని ఆమె రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఏబిసిడి వర్గీకరణే లక్ష్యంగా పనిచేయాలి

**లక్ష డప్పులు వేయి గొంతుకల కళా జాతరను విజయవంతం చేయండి**

**ఎంఆర్‌పిఎస్‌ఎంఎస్‌పి జిల్లా ఇంచార్జ్ అంబాల చంద్రమోళి మాదిగ.**

*టేకుమట్ల జనవరి 09 ప్రభాతవార్త:*



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కృషి ఫలితంగా వచ్చిన సుప్రీంకోర్టు తీర్పు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం ద్వారా ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తూ, ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ లక్ష్యంగా ప్రతి ఎమ్మార్పీఎస్ కార్యకర్త కృషి చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జ్ అంబాల చంద్రమోళి మాదిగ పిలుపునిచ్చారు. గురువారం టేకుమట్ల మండలంలోని రాఘవపూర్, గరిమెళ్ళపల్లి వెలిశాల, పంగిడిపల్లి, ఆసిరెడ్డిపల్లి టేకుమట్ల మండల కేంద్రంలో లక్ష డబ్బులు వెయ్యి గొంతుకలు అనే పిలుపు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ ఆదేశించినందుకుగాను ఎమ్మార్పీఎస్ టేకుమట్ల మండల అధ్యక్షులు శంకర్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డప్పు కళాకారుల కళాజాతకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమోళి మాదిగ హాజరై టేకుమట్ల చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ఉద్యమం చివరి దశకు చేరిందని, ఫిబ్రవరి 7న జరిగే ఎస్సీ మాదిగ, మాదిగ ఉప కులాలకు చెందిన కవులు కళాకారులచే హైదరాబాదు మహానగరంలో మాదిగ దండోరా కళాకారుల మహా ప్రదర్శన ఉంటుందని, అట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని మండలాల గ్రామాల ప్రజలు కృషి చేయాలని అంబాల చంద్రమోళి మాదిగ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా నాయకులు రేణి కుంట్ల సంపత్, రామ్ రామ్ చందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ కళాజాత జిల్లా నాయకులు పుల్ల ప్రతాప్ మాదిగ, కళాకారుల జిల్లా బృందం, ఎమ్మెస్ పి జిల్లా నాయకులు అంబాల అనిల్, ఎమ్మెస్ పి మండల నాయకులు పాల శంకర్, మచ్చ శ్రీకాంత్, జిల్లా సీనియర్ నాయకులు, మండల నాయకులు, డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల పరామర్శ

*చిట్యాల, జనవరి 9 ప్రభాతవార్త:*



మండలంలోని దూత్ పల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు బొమ్మ వెంకటేష్ తల్లి బొమ్మ తిరుపతమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి మృతురాలి కుటుంబ సభ్యులను పరమార్శించి ఓదార్చారు. ఆయన వెంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్, యూత్ నాయకులు కిరణ్, నాగరాజు, స్థానిక నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఐ హరీష్ కుటుంబానికి స్నేహితుల చేయూత

*రేగొండ, జనవరి 9 ప్రభాతవార్త :*



ములుగు జిల్లా వాజేడు ఎస్సై రుద్రారపు హరీష్ గత నెల ఆత్మహత్యకు పాల్పడగాఎస్ఐ హరీష్ కుటుంబ సభ్యులకు బీటెక్ స్నేహితులు గురువారం ఆయన స్వగ్రామమైన వెంకటేశ్వర్ల పల్లిలోఆర్థిక సాయం అందజేశారు. రూ. 1 లక్ష ,80 వేల మొత్తాన్ని ఎస్ఐ హరీష్ తల్లిదండ్రులు రామన్న మల్లికాంబ దంపతులకు 201216 కాకతీయ యూనివర్సిటీ, కొత్తగూడెం బీటెక్ స్నేహితులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు రాము, సుమన్, వెంకటేష్, చందు ,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అన్వర్ పహ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

*గణపురం జనవరి 9 ప్రభాతవార్త*



ఓసి త్రీ లో వోల్వో డ్రైవర్ గా పనిచేస్తూ ప్రమాదంలో మృతి చెందిన ఎండి అన్వర్ కుటుంబాన్ని గురువారం కాంగ్రెస్ నాయ కులు పరామర్శించారు. ఈ సందర్భంగా మృతదేహం వద్ద సంతాపం తెలిపి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ గణపురం మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్. గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ గౌడ్ గడ్డమీద రవీందర్ గౌడ్ రావుల సురేష్ గౌడ్ రామగిరి సంపత్ మమ్మద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ అధికారి వేధింపులు.

*చిట్యాల, జనవరి 9 ప్రభాతవార్త :*

చిట్యాల మండల వ్యవసాయ శాఖ అధికారి గుర్తింపు లేని యూట్యూబ్ యూట్యూబ్ చానల్ ని అడ్డుపెట్టుకొని బెదిరింపులకు గురి చేస్తున్నారని మండల కేంద్రంలోని పావని ఫర్టిలైజర్ యజమాని ఆరోపిస్తున్నారు. తమ షాపులో ఫర్టిలైజర్ మందుల పంపిణీ విషయంలో ధరలు తక్కువ రేటుకు అమ్ముతున్నారనీ ఓ గుర్తు తెలియని యూట్యూబ్ ఛానల్ బిచ్చు నాయక్ ఫిర్యాదు చేశారని, అతని పేరును అడ్డుపెట్టుకొని ఏవో షాపులపై అక్రమ దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. యూట్యూబ్ ఛానల్ అడ్డుపెట్టుకొని వేధింపులకు గురిచేస్తున్న అధికారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై మండల వ్యవసాయ శాఖ అధికారినీ వివరణ కోసం యత్నించగా అందుబాటులోకి రాలేదు.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో జిల్లాను ప్రథమస్థానంలో ఉంచాలి

**-జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి జి.మురళిధర్**



*మహబూబాబాద్,జనవరి9,(ప్రభాతవార్త):*

జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో మహబూబాబాద్ జిల్లాను ప్రథమస్థానం ఉంచాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.మురళిధర్ అన్నారు. గురువారం వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి నెలలో జరిగే ఆశాల మీటింగ్‌లకు ప్రోగ్రాం అధికారులు విధిగా హాజరు కావాలని, తమకు సంబందించిన కార్యక్రమాలపై విశ్లేషించి జాతీయ కార్యక్రమాలపై అవగాహన పెంపొందించాలని పెర్కొన్నారు. జిల్లాలో సిజేరియన్ కాన్పులశాతం ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లుల సమావేశంలో నార్మల్ డెలివరీపై అవగాహన కల్పించాలని, దానిగి తగ్గట్లుగా గర్భిణిగా ఉన్నప్పుడు యోగా నేర్పించాలన్నారు. నార్మల్ డెలివరి వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేయాలన్నారు. ఎన్‌సిడి ప్రోగ్రాంలో భాగంగా అందరిని ఫాలోఅప్ చేసి మందులు వాడెలా చూడాలన్నారు. టిబి లక్షణాలను గుర్తించి తెమడ పరీక్ష చేయించి వ్యాది నిర్ధారణ అయితే అటువంటి వ్యక్తులకు పూర్తి చికిత్సను అందించాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటి డియంహెచ్‌వో డాక్టర్ ప్రమీలరావు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్‌లు నాగేశ్వరరావు, లక్ష్మినారాయణ, డాక్టర్ సారంగం, సుధీర్‌రెడ్డి, శ్రావణ్, విజయ్‌కుమార్, డిప్యూటి మాస్‌మీడియా అధికారి ప్రసాద్, మంగమ్మ, నీలోహన, గీత, కెవి రాజు, రామకృష్ణ తధితరులు పాల్గొన్నారు.

## జెఎన్‌టియు కాలేజ్‌లో రోడ్డుభద్రతపై అవగాహన

*మహబూబాబాద్,జనవరి9,(ప్రభాతవార్త*



రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని గురువారం మహబూబాబాద్ లోని జెఎన్‌టియు కాలేజ్‌లో రోడ్డుభద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్‌లు ఎం.సాయిచరణ్, వెంకట్‌రెడ్డిలు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను పక్కగా పాటించాలన్నారు. జీబ్రాక్రాసింగ్‌లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్స్ అనుసరించడం, వాహనాలను ఓవర్‌టేక్ చేయకుండా ఉండడం, రోడ్డు ప్రమాధాల నివారణకు పక్కగా పాటించాల్సిన అంశాలు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, శీతాకాలంలో రోడ్డుపై ప్రయాణించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రతలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. జనవరి 1 నుండి 31వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శిక్షణా తరగతుల్లో వెంకట్‌నాయక్

*మహబూబాబాద్ టౌన్,జనవరి9,(ప్రభాతవార్త):*



తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్‌లో జరిగే శిక్షణా తరగతుల్లో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామ చంద్రునాయక్, మహబూబాబాద్ నుండి టిపిసిసి ఎస్టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ హాజరైయ్యారు. ఐదవ రోజు ప్రొఫెసర్ హరగోపాల్ మత చాందస వాదంపై ప్రసగించినట్లు తెలిపారు. ఆదివాసి గూడాలపై మత చందస వాదులు ప్రవేశిస్తున్నారని గిరిజన యువకులు పసిగట్టి మత చందస వాదాన్ని తరిమికొట్టాలని లేకపోతే రాబోయే రోజుల్లో గిరిజనులు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ ప్రభావం విద్య, ఆర్ధికత్వంపై ప్రభావం చూపి గిరిజన జాతి పేదరికంలోకి నెట్టివేయబడుతుందని అన్నారు. గిరిజన మేధావులు, యువకులకు గిరిజన తండాలు, గూడాలలో తిరిగి చైతన్యపరుచాలన్నారు. వారి వెంట జిల్లా ఎస్టిసెల్ అధ్యక్షుడు బోడ రవి, పట్టణ అధ్యక్షులు శంకర్‌నాయక్‌లు ఉన్నారు.

## బాలాజిపేటలో వ్యక్తిని పార్టీ నుండి సస్పెండ్ చేయడం సరైనదే

*బయ్యారం,జనవరి9,(ప్రభాతవార్త):*

మండలంలోని బాలాజిపేటలో కాంగ్రెస్ పార్టీ నుండి ఒ వ్యక్తిని సస్పెండ్ చేయడం సరైనదేనని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు కంబాల ముసలయ్య అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఇటీవల బాలాజిపేట గ్రామంలో ఒ వ్యక్తి నియకునిలా చలామని అవుతూ ఒంటెద్దు పొకడలు పొవడాన్ని, పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చెయడాన్ని గుర్తించిన ఆ గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కోడి శ్రీనివాస్ బత్తిని రామ్మూర్తిని పార్టీ నుండి సస్పెండ్ చేయడం సరైందేనని ఆ నిర్ణయాన్ని సమర్ధిస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీని విచ్చిన్నం చేసే వారి పట్ల ఇలాంటి నిర్ణయాలే ఉంటాయన్నారు. గత ఎన్నికల మాదిరిగా కలిసికట్టుగా ఏ విధంగా పనిచేశామో అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషిచేయాలని పిలుపునిచ్చారు.

## ఆయిల్‌ఫామ్ సాగుపై ప్రభుత్వం రాయితీ కల్పిస్తుంది

**-జిల్లా ఉద్యాన పట్టుపరిశ్రమ అధికారి మరియన్న**

*మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి9,(ప్రభాతవార్త):*



ఆయిల్‌ఫామ్ పంట సాగుపై ప్రభుత్వం రాయితీ కల్పిస్తూ ప్రోత్సహిస్తుందని జిల్లా ఉద్యానవన, పట్టుపరిశ్రమ అధికారి జీనుగు మరియన్న అన్నారు. గురువారం శాఖ కార్యాలయంలో వారు మాట్లాడుతూ పంటమార్పిడి చేసి ఆయిల్‌ఫామ్ తోట సాగు చేయాలన్నారు. ఆయిల్‌ఫామ్ గెలలు ఒక టన్నుకు రూ.20,506/- పెరిగిందని, అదేవిధంగా ఏకరానికి ప్రభుత్వం రూ.51000/-రాయితీ కల్పిస్తుందన్నారు. మహబూబాబాద్ జిల్లాను ఆయిల్‌ఫామ్ హబ్‌గా మార్చేందుకు ఆయిల్‌ఫామ్ విస్తరణకు నిత్యం శ్రమించాలన్నారు. ప్రతిరైతు పొలం గట్లమీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్‌ఫామ్ పండ్ల తోటలలో అంతర పంటలుగా డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం కూరగాయాలు సాగుచేసుకోవాలన్నారు. కూరగాయాల సాగులో మెలైన యాజమాన్య పద్ధతులు అవలంభించాలన్నారు. నూతన రకాల సాగు, ప్రొటేస్లలో నారు పెంపకం, ఎత్తుమడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేపపిండి, ఆముదం పిండి వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడకం, పందిరిపై కూరగాయాల సాగు, ట్రిల్లిస్ మెథడ్‌లో టమాటసాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు. ఎ.జె శాంతిప్రియదర్శిని, ఆర్.శాంతిప్రియ, శ్రీనివాసరావు, సి.హెచ్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## పండుగకు వెళ్లేవారు జాగ్రత్తలు పాటించాలి

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

*మహబూబాబాద్,జనవరి9,(ప్రభాతవార్త):*



సంక్రాంతి పర్వదినం సందర్భంగా సొంత ఊళ్లకు వెళ్లేవారు సరైన జాగ్రత్తలు పాటించాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ ఊరు వెళ్లేటప్పుడు ఖరీదైన వస్తువులు ఇంట్లో ఉంచకుండా బ్యాంకు లాకర్లలో పెట్టుకోవాలన్నారు. ఊరేళ్లె విషయాన్ని సోషల్‌మీడియాలో పోస్టు చేయెద్దన్నారు. డోర్‌లకు సెంట్రల్ లాకింగ్ సిస్టంట్ వాడాలన్నారు. గ్రామాల ప్రజలు సంబందిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. సిసి కెమెరాల్లో ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు చూసూకోవాలన్నారు. మీ ప్రాంతాలలో అపరిచిత వ్యక్తులు ఊరేళ్లిన వారి ఇండ్లను వెతకంటం, చోరీలకు పాల్పడడం జరుగుతుందని వారిపై నిఘా పెట్టాలన్నారు. ఇరుగుపొరుగు వారిని ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పాలన్నారు. కాలనీ వారు గస్తీ దళాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. తాళం వేసి వెళ్లే ముందు సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. పోలీస్‌శాఖ వారికి దొంగతనాలపై అనుమానితుల సమాచారం అందించి దొంగతనాల నివారణకు సహరించాలన్నారు.

# మహబూబాబాద్ వార్త



**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## హ్యూమన్ రైట్స్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా రామచంద్రయ్య

*బయ్యారం,జనవరి9,(ప్రభాతవార్త):*



తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా బయ్యారం మండలానికి చెందిన రావూరి రామచంద్రయ్య నియామకం అయ్యారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర హ్యూమన్ రైట్స్ అండ్ ఉమెన్ సెఫ్టి నేషనల్ వైస్ ప్రసిడెంట్ సయ్యద్ అబ్దుల్ కరీం ఈ నియామకం చేశారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన నేషనల్ వైస్ ప్రసిడెంట్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా హ్యూమన్ రైట్స్ సెఫ్టి నూతన లీగల్ అడ్వైజ్ టీం ఏర్పాటు చేసేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. హ్యూమన్ రైట్స్ స్టేట్ లీగల్ అడ్వైజర్ రహింపటేల్ సివిల్ హైకోర్టు సీనియర్ న్యాయవాది హ్యూమన్ రైట్స్ కేసులు టేక్‌అప్ చేస్తూ మానవ హక్కుల విషయంలో ఏటువంటి ఇబ్బందులు ఉన్నా సంప్రదించాలని తెలిపారు.

## గురుకులాల్లో ధరఖాస్తుల ఆహ్వానం

*మహబూబాబాద్ టౌన్,జనవరి9,(ప్రభాతవార్త):*

తెలంగాణలోని ఎస్సి,ఎస్టి,బిసి,మైనార్టీ గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశాలకై గురుకుల విద్యాలయాల సంస్థ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జిల్లా అధనపు కలెక్టర్ వీరబ్రహ్మాచారి గురువారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఫిబ్రవరి 1 తేదీ వరకు ధరఖాస్తులు సమర్పించవచ్చున్నారు. నాల్గొవ తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రవేశాలు పొందడానికి అర్హులన్నారు. విద్యార్థి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో 1.5లక్షలు, పట్టణ ప్రాంతాల్లో 2లక్షలకు మించరాదన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వారి వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి ఉన్నారు.

## విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం భోజనం అందించాలి

**-జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో**

*మరిపెడ,జనవరి9,(ప్రభాతవార్త):*

ప్రభుత్వ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం భోజనం అందించాలని జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్‌టొప్పో అన్నారు. గురువారం మండలకేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కాలేజ్, మహాత్మ జ్యోతిరావుపూలే బిసి వెల్ఫేర్ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కామన్ డైట్ మెనూ ప్రకారం భోజనం అందించాలని సంబంధిత హాస్టల్ వెల్ఫేర్ ఆఫిసర్‌లను ఆదేశించారు. పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధనలు అందించాలని, రాత్రి సమయంలో విద్యుత్ అంతరాయం కలుగకుండా చూడాలని, స్వచ్ఛమైన నీటిని అందించాలని, షెడ్యూల్ ప్రకారం విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. విద్యతో పాటు మానసిక వికసా తరగతులు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వీరి వెంట ఆయా కళాశాలల ప్రిన్సిపల్‌లు, అద్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.



# నిత్యవసర సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలి

**-మరిపెడ ఆర్.ఐ శరత్‌కుమార్**

*మరిపెడ,జనవరి9,(ప్రభాతవార్త):*



తెలంగాణ చౌకధరల దుకాణం రేషన్‌షాప్ డీలర్లు సమయపాలన పాటిస్తూ తెల్లరేషన్ కార్డుదారులకు సక్రమంగా రేషన్‌బియ్యాన్ని పంపిణీ చేయాలని మరిపెడ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రెడ్డిమల్ల శరత్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని ఉల్లెపల్లి గ్రామంలో 29వ నెంబర్ ప్రభుత్వ చౌకధరల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను, బియ్యం స్టాకు నిల్వలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెల్లరేషన్ కార్డుదారుల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. సకాలంలో లబ్ధిదారులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేయాలన్నారు. తూకంలో తేడా వస్తే సహించేది లేదన్నారు. వారి వెంట రేషన్‌షాప్ దుకాణం యజమాని రామసమల్ల దాసయ్య తదితరులు ఉన్నారు.

# సంక్రాంతి పండగ వేళ పిండివంటల్లో మహిళలు బిజీబిజీ

*బయ్యారం,జనవరి9,(ప్రభాతవార్త):*



మండలంలో పేద, ధనిక, రైతుకూలీ అనే తేడా, తారతమ్యం లేకుండా తమకున్న దానిలో సంక్రాంతి పండుగను అందరు ఆనందోత్సవాలతో జరుపుకునేందుకు స్థానిక మహిళలు పిండివంటల్లో బిజీబిజీగా గడుపుతున్నారు. పండుగ సందర్భంగా అరిసెలు, గారెలు, బూరెలు, సకినాలు, కారపూస ఇతర పిండివంటలను చేసుకొని వారం రోజుల ముందు నుండే ప్రతి ఇంట్లో వంటకాలలో మహిళలు మునిగితేలుతున్నారు. మహిళలకు సంక్రాంతి పర్వదినం వేళ ఉదయాన్నే కల్లాపు చల్లి రంగవల్లులతో అలంకరించి కనువిందు చేస్తూ ఉండడం పరిపాటి. ఇది ఆనవాయితీగా వస్తున్న పండుగను చిన్న, పెద్దలు ఎంతో ఆడంబరంగా ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటారు. వివిధ ప్రాంతాల్లో సంక్రాంతి పండుగను వివిధ పేర్లతో పిలుస్తూ పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటారు.

# ఐక్య ఉద్యమాలతోనే ఎస్సీ వర్గీకరణ

*మరిపెడ,జనవరి9,(ప్రభాతవార్త):*



ఐక్య ఉద్యమాలతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమవుతుందని ఎమ్మార్పీఎస్ మరిపెడ మండల వైస్ ప్రెసిడెంట్ తప్పెట్ల సురేష్ నాయకులకు పిలుపునిచ్చారు. గురువారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయ వ్యవస్థ సుప్రీంకోర్టు ద్వారా సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాదిగ ఉపకులాలను మోసం చేస్తున్నారన్నారు. ఎస్సీ వర్గీకరణ లేకుండానే ఉద్యోగాలను భర్తీ చేస్తూ మాదిగ ఉపకులాలను మోసం చేస్తున్నాడన్నారు. ఎస్సీ కోటాలో ఉన్న ఉద్యోగాలను మాదిగలకు దక్కకుండా మాలలకు దోచిపెట్టే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. మాలల ఒత్తిడికి తలొగ్గి మాలలకు అన్యాయం చేస్తున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణమాదిగ తీసుకునే ఉద్యమ కార్యాచరణకు విద్యార్థులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట నాయకులు వెంకన్న, శ్రీను, రఘు, మహేష్ తదితరులు ఉన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలను క్షేత్రస్థాయిలో అమలుచేయాలి

*గార్ల, జనవరి9 (ప్రభాతవార్త):*



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారంటీ పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన సర్వేలో దృష్టికి వచ్చిన సమస్యలను, హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తు గురువారం సిపిఎం మండల పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి స్థానిక తహశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు గ్యాస్, విద్యుత్ సబ్సిడీ, రైతులకు పూర్తిస్థాయిలో రుణాల మాఫి క్షేత్రస్థాయిలో అమలు కాలేదని, రేషన్‌కార్డులు మంజూరు కాక లబ్దిదారులు అనేక ఇబ్బందుల్లోను, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎంపిక రాజకీయ జోక్యం అనవసరమని అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు, వైద్యసిబ్బంది, లేడీడాక్టర్ నియామకం చేపట్టాలని డిమాండ్ చేశారు. వరిధాన్యంను ఎటువంటి ఆంక్షలు లేకుండా కొనుగోలుచేసి మార్కెట్‌కు తరలించాలని, చెక్‌డ్యాంపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి రాంపురం, మద్దివంచ గ్రామపంచాయితీల పరిధి గ్రామాల ప్రజల యేండ్ల తరబడి పడుతున్న కష్టాలను తీర్చాలని వారు డిమాండ్ చేశారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను సంబంధిత అధికారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు కందునూరి ఈశ్వరలింగం, వంగూరి పెద్దవెంకటేశ్వర్లు, అంబటి వీరస్వామి, మల్లెల నాగమణి, బాగం లోకేశ్వరరావు, షేక్ మౌలానా, జె.సత్యం, కైబాబు, వి.కొండయ్య, వి.పద్మ, నాగరాజు, వెంకటరెడ్డి, వీరభద్రం, మల్లయ్య, ప్రవీణ్, సర్వర్, తదితరులున్నారు.

# ప్రణాళిక బద్దంగా చదివి పరీక్షలకు సిద్ధం కావాలి

*గార్ల, జనవరి9 (ప్రభాతవార్త):*




సమయానుకూలంగా చక్కటి ప్రణాళిక వేసుకొని కష్టపడి పట్టుదలతో చదివి త్వరలో జరుగనున్న వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఐవి రాజకుమారి, హెల్ప్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎన్ కరుణాకర్ విద్యార్థులకు సూచించారు. ఇంటర్‌మీడియట్ బోర్డు ఆదేశాల మేరకు గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ రాజకుమారి అధ్యక్షతన జరిగిన హెల్ప్ లెర్నింగ్ ప్రోగ్రాంలో కోఆర్డినేటర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఎదుర్కోనాల్సిన పరిస్థితులు, భయాలు, మానసిక ఆందోళనలకు తీసుకోవాల్సిన నియమాలు, లైఫ్‌స్కిల్స్ వివరాలతో అవగాహన కల్పిస్తు మనోధైర్యంపై నమ్మకాలను కల్పించారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు చాప్లా, ప్రసాదరావు, సత్యనారాయణ, జోగ్యానాయక్, వేముల రవీందర్, గొదుగు సోమన్న, తోట నాగేశ్వరావు, రాంబాబు, యు. శ్రీనివాస్, సుజాత, లక్ష్మాలాల్, , స్రవంతి, సంధ్య, విద్యార్థులు, తదితరులున్నారు.

# పశు సంపదను పెంపొందించుకోవాలి

*దుగ్గొండి, జనవరి 9, (ప్రభాతవార్త*

రైతులు పశు సంపదను పెంపొందించుకోవాలని పశు వైద్యాధికారి సోమశేఖర్ అన్నారు.మండలంలోని గుడ్డెలుగులపల్లి గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ పశు సంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో గర్భకోశ వ్యాధుల శిక్షణ శిబిరం గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన ప్రతి దూడకు గంటలోపు జున్ను పాలు తాగిస్తే రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు.దూడ పుట్టిన 24 గంటలలోపు టీటీ ఇంజక్షన్ వేయించడం వలన ధనుర్వాతం రాకుండా నివారించుకోవచ్చునన్నారు.ప్రతి రైతు కనీసం 10 గుంటల భూమిలో పచ్చ గడ్డి పెంచుకోవాలన్నారు.ఆవులలో ఎదకాలం 24 గంటలు ఉంటుంది,గేదెలలో ఎదకాలం 36 గంటలు ఉంటుందన్నారు.రైతులు ఆవులు ఉదయం ఎదకువస్తే సాయంత్రం కృత్రిమ గర్భధారణ చేయించాలి.గేదెలు ఉదయం ఎదకువచ్చిన సందర్భంలో మరుసటి రోజు ఉదయం కృత్రిమ గర్భధారణ చేయించాలని సూచించారు.అనంతరం 50 పశువులకు గర్భకోశ వ్యాధుల పరీక్షలు చేశారు.30దూడలకు నట్టల మందులు వేశారు.అనంతరం రైతులకు మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలాజీ, గోపాలమిత్ర సూపర్వైజర్ ఎండీ జాహంగీర్, ఓఎస్ శివ, వీపీ కంకణాల కవిత, గోపాల మిత్రలు గిజ్జగిరి కుమారస్వామి, ప్రసాద్, మధుకర్, రాజ్‌కుమార్, అక్బర్, రైతులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

# యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా

*చిన్నగూడూరు,జనవరి9,(ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని ఆకేరు వాగు నుండి యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా జరుగుతుంది. కొన్ని ట్రాక్టర్లు కూపన్లు తీసుకొని ఇసుక రవాణా చేస్తుండగా మరికొంతమంది ప్రభుత్వ అనుమతి లేకుండా యదేచ్ఛగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని మండల ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

# అయ్యప్పల ఇరుముడి

*చిన్నగూడూరు, జనవరి 9, (ప్రభాతవార్త*



చిన్నగూడూరు మండలకేంద్రంలో అయ్యప్ప మాల ధరించిన స్వాములు గురువారం శివాలయంలో ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇరుముడి ధరించి అయ్యప్ప సన్నిధికి బయలుదేరారు. దీంతో అయ్యప్ప నామస్మరణతో శివాలయం మార్మోగింది. ఉపేందర్, శివయ్య, నవీన్, మధులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు సంఘాల సమావేశాన్ని విజయవంతం చేయాలి

*దంతాలపల్లి,జనవరి 9,(ప్రభాతవార్త*



హైదరాబాద్‌లో నిర్వహించే జర్నలిస్టుల రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్రనాయకులు పంతం విజేందర్ పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఏబిసిడిల వర్గీకరణకై ఫిబ్రవరి 7న చేపట్టబోయే వేల గొంతుక లక్ష డప్పుచప్పుల్ల దండోర సాంస్కృతిక మహా ప్రదర్శనను విజయవంతం చేయడానికి నేడు హైదరాబాద్ సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేస్తున్న జర్నలిస్టుల రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు. పంతం సురేందర్,వెంకన్న,ప్రశాంత్,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం

*నెల్లికుదురు,జనవరి 9, (ప్రభాతవార్త*




గ్రామీణ ప్రాంతప్రజల ఆరోగ్యకోసం వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని తహశీల్దార్ కోడిచింతల రాజు, ఎంపిడిఓ బాలరాజు, ఎస్సై రమేష్‌బాబు అన్నారు.గురువారం మండలంలోని నైనాల గ్రామంలో మానుకోట టైమ్స్ డిజిటల్ మీడియా ఆధ్వర్యంలో శ్రీసత్యసాయి లయన్స్ కంటి హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.రెడ్డినాయక్ మహబూబ్ సౌజన్యంతో నిర్వహించగా డాక్టర్ల బృందం పలువురికి కంటి పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందచేశారు.ఈ కార్యక్రమంలో డిజిటల్ మీడియా సిఈఓ బొద్దు అశోక్,పల్లె దావఖాన వైద్యులు వినిత్,ఎస్ఓ ప్రసన్నరెడ్డి,జీపి కార్యదర్శి అశోక్,అస్పత్రి మేనేజర్ బాలునాయక్,మోహన్,పాఠశాల ఇంచార్జీ ఎచ్ఎం సోమయ్య,ఉపాధ్యాయులు రాజు,ఆర్ఎంపి వైద్యుల జిల్లా సంఘం ఉపాధ్యక్షులు ఖమ్మంపాటి యాకయ్యలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## రోడ్డు ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి

**కేసముద్రం, జనవరి 9, ప్రభాతవార్త**

కేసముద్రం విలేజి అంగడి ప్రాంతంలో లేఔట్ రోడ్డును ఆక్రమించి అక్రమంగా ప్లాట్లు చేసి విక్రయించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఎంసిపిఐ జిల్లా కమిటి సభ్యులు మద్రిపెల్లి మొగిలి, జాటోతు బిచ్చాలు కోరారు. ఈమేరకు గురువారం స్థానిక తహసిల్దార్ దామోదర్‌కు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగడి ప్రాంతంలోని సర్వే నంబర్ 262/31లో సారకండ్ల కొమురారెడ్డి, సారకండ్ల సత్తిరెడ్డి,



సారకండ్ల వేణుగోపాల్‌రెడ్డిలకు చెందిన 5305 చ.గ. స్థలంలో 20 సంవత్సరాల క్రితం 4230 చ.గ. స్థలాన్ని 19 ప్లాట్లుగా, 1075 చ.గ. స్థలాన్ని 20 అడుగుల వెడల్పుతో గల రోడ్డుగా ప్రతిపాదిత లేఅవుట్ తయారు తెలిపారు. ఆ ప్లాట్లను అప్పట్లోనే యజమానులు అమ్ముకున్నారని, కాగా ఆ తర్వాత కొన్ని సంవత్సరాలకు రోడ్డు స్థలంగా తీసిన 1075 చ.గ. స్థలాన్ని కొంతమంది అక్రమంగా ప్లాట్లు చేసి విక్రయించారని ఆరోపించారు. దీనిపై తలెత్తిన ఆరోపణల నేపథ్యంలో అధికారులు విచారణకు వస్తున్నట్లు తెలుసుకున్న గ్రామ పంచాయితి కార్యాలయ వర్గాలు అక్రమంగా విక్రయించిన స్థలాలకు కేటాయించిన డోర్ నంబర్లను అకస్మాత్తుగా రద్దు చేసారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు ఈ వ్యవహారంపై విచారణ జరిపి రోడ్డు స్థలంలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను తొలిగించి రోడ్డును పునరుద్దరించాలని వారు కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో దయ్యాల కుమార్, ఉల్లి ప్రతాప్, ఎస్ యాకయ్య ఉన్నారు.

## రైల్వే ట్రాక్‌పై వ్యక్తి మృతి

**కేసముద్రం, జనవరి 9, ప్రభాతవార్త**

కేసముద్రం-తాళ్లపూసపల్లి రైల్వే స్టేషన్ల మధ్య అప్‌లైన్‌లోని 424/9-7 కిలోమీటర్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు రైల్వే పోలీసులు తెలిపారు. ఈనెల 8న రాత్రి 7 గంటలకు ముందు గుర్తు తెలియని రైలు నుండి పడిపోవడం వల్ల సదరు వ్యక్తి కాళ్లు, చేతులు తెగి మృతి చెందినట్లు గుర్తించడం జరిగిందన్నారు. మృతుడు జీన్స్‌ప్యాంటు, వైట్ షర్టు వేసుకొని ఉన్నాడని, అతని వద్ద ఇరోడ్-విజయవాడ రైలు ప్రయాణ టికెట్ ఉందని తెలిపారు. కాగా మృతదేహాన్ని వరంగల్ ఎంజిఎం మార్చురిలో భద్రపరచడం జరిగిందని, వివరాలు తెలిస్తే తమకు సమాచారం (9441557232) అందజేయాలని హెడ్ కానిస్టేబుల్ పి రాజు కోరారు.

## పాఠశాలలో రంగోలి పోటీలు

**కేసముద్రం, జనవరి 9, ప్రభాతవార్త**

మండలంలోని పీక్లాతండా శివారు బోడగుట్ట ప్రాథమిక పాఠశాల



విద్యార్థులకు, వారి తల్లులకు గురువారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. వేరువేరుగా నిర్వహించిన ఈ ముగ్గుల పోటీలు తండావాసులను అలరించాయి. పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని పాఠశాల ప్రాంగణమంతా రంగురంగుల ముగ్గులతో నింపేశారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తుగా నిర్వహించిన ఈ పోటీలను హెచ్‌ఎం డి వెంకట్రాంనర్సయ్య, ఉపాధ్యాయులు యాదగిరి, పవనలు పర్యవేక్షించగా పంచాయతి కార్యదర్శి నివాస్, అంగన్వాడీ టీచర్ నీల పాల్గొన్నారు.



## రెండోసారి బీజేపీ కొత్తగూడ మండల అధ్యక్షుడి గా యాదగిరి.మురళి

**కొత్తగూడ జనవరి 9 ప్రభాత వార్త :**

బీజేపీ మండల అధ్యక్షులు గా యాదగిరి. మురళి ని రెండోసారి నిమమించినట్టు బీజేపీ ములుగు జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి పెసరు. విజయచందర్ రెడ్డి, బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ.బలరాం గురువారం ప్రకటించారని అన్నారు.

## టీయూడబ్ల్యూజే హెచ్ 143 మండల అధ్యక్ష కార్యదర్శులకు ఘనంగా సన్మానం

**కొత్తగూడ జనవరి 9 ప్రభాతవార్త**

టీయూడబ్ల్యూజే హెచ్ 143 మండల అధ్యక్షులు సాక్షి, సాదుల రాజు, ప్రధాన కార్యదర్శి ఆంధ్రజ్యోతి, మైదం శ్రీనివాస్ కు కొత్తగూడ ళితీళిరీ మరియు శిబీది వైద్య సిబ్బంది సంజీవ్, రాము, శ్యామ్, రంజిత్ కలిసి గుంజేడు ముసలమ్మ దేవాలయ సన్నిధిలో శాలువాలతో ఘనంగా సత్కరించారు.



## యూనివర్సిటీ మహిళా కళాశాలలో రంగవల్లులు

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 9 ప్రభాతవార్త :**



యూనివర్సిటీ మహిళా కళాశాలలో రంగవల్లుల పోటీలను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మధుశ్రీ హాజరై ముగ్గుల పోటీలను పరిశీలించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానంచేసి మాట్లాడుతూ రంగవల్లులతో కళాశాల ఆవరణలో సంక్రాంతి వాతావరణన్ని కళాశాలకు తీసుకొచ్చినట్టుందని చెప్పారు. యూత్ ఫెస్టివల్ సంక్రాంతినీ దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రంగవల్లులు సంతోషానికి ఆనందానికి ప్రతిగాని విద్యార్థులు వేసిన ఈ హరిదాసు గంగిరెద్దులు, పతంగులను తలపించే విధంగా ముగ్గులు ఎంతో చూడముచ్చటగా ఉన్నాయని అందర్నీ ఆకర్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**పర్వతగిరి, జనవరి 9, ప్రభాతవార్త**

మండలంలోని జమాల్‌పురం గ్రామంలో జిల్లా దూడయ్య అకాల మరణం చెందగా వర్దన్నపేట శాసన సభ్యులు విశ్రాంతి ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు గురువారం జమాల్‌పురం కాంగ్రెస్ గ్రామ ఆర్టీ అధ్యక్షులు జన్ను కనకయ్య యాదవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిల్లా రాములు, జిల్లా వెంకన్న, బండి లచ్చయ్య, జిల్ల నర్సయ్య, జిల్లా రాజబాబు, సోషల్ మీడియా బండి అనిల్‌కుమార్, బండి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ సంఘాల క్యాలండర్ల ఆవిష్కరణ

**గూడూరు, జనవరి 9, ప్రభాతవార్త**

పిఆర్‌టియు, టిఎస్‌యుటిఎఫ్ మండలశాఖల ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్లను గురువారం ఆవిష్కరించారు. ఈమేరకు ఆయా సంఘాల కార్యవర్గాల ఆధ్వర్యంలో ఎమ్మార్సీ కార్యాలయం వద్ద వేరువేరుగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎమ్మీఓ రవికుమార్ క్యాలండర్లను ఆవిష్కరించారు. ఆవిష్కరణల కార్యక్రమాల్లో సంబంధిత సంఘాల మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.




## పీఎం కుసుమ్ పథకం పై పేసా మొబిలజర్ లకి అవగాహన

**కొత్తగూడ జనవరి 9 ప్రభాతవార్త :**

ఏటూరు నాగారం ప్రాజెక్ట్ అధికారి ఐటీడీఏ, ఆదేశానుసారం డిప్యూటీ డైరెక్టర్ గిరిజన సంక్షేమ శాఖ మహబూబాబాద్ జిల్లా ఆధ్వర్యంలో పీఎం కుసుం(PM KUSUM) పథకం పై రైతులకు అవగాహన కల్పించాలని గురువారం మండల కేంద్రంలోని స్పోర్ట్స్ పాఠశాల సమావేశ మందిరం



నందు పేసా మొబిలైజర్ లకి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాద్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ గిరిజన సంక్షేమ అధికారి గూగులోత్ దేశి రామ్, తాసిల్దార్ రమాదేవి, ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, ఏ టి డి ఓ భాస్కర్,పేసా జిల్లా కో ఆర్డినేటర్ కొమరం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 4 వేల మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి చేయడం లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు.దీనిలో భాగంగా 4 ఎకరాలు కలిగి ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా లేదా రెవెన్యూ పట్టా కలిగి, సబ్ స్టేషన్ కి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న భూములను 25 సంవత్సరాలకు లీజుకు తీసుకొని లీజుకు తీసుకున్నటువంటి భూమి ఎకరానికి సంవత్సరమునకు గాను రూ.12500 చెల్లించటం జరుగును అని తెలియజేశారు.ఆ యొక్క భూమిలో సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పటం జరుగుతుందని సూచించడం జరిగిందన్నారు.ఈ విధంగా నెలకొల్పిన సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను స్వయం సహాయక సంఘాల ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ పథకం కు ఆసక్తి కలిగిన ఆర్ ఓ ఎఫ్ ఆర్ లేదా రెవెన్యూ పట్టా కలిగినటువంటి రైతులు మరిన్ని వివరాల కోసం ఐటీడీఏ ఎటునాగారం కార్యాలయం నందు సంప్రదించగలరని తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు ధరవత్ సారయ్య , విద్యుత్ శాఖ ఏఈ లు , కొత్తగూడ, గంగారం, గూడూరు, అయోధ్య పురం పాల్గొన్నారు. ఆదివాసీ సంఘాల ప్రతినిధులు ఆగబోయిన రవి, పూనెం సందీప్ కుమార్, శ్రీ కొమరం ప్రభాకర్ పైసా జిల్లా కోఆర్డినేటర్, మాజీ ఎంపీపీలు ఈసం సమ్మయ్య, దారం స్వామి, మాజీ సర్పంచ్ భూపతి తిరుపతి ,మహబూబాబాద్ జిల్లాల కొత్తగూడ, గంగారం, గూడూరు, గార్ల, బయ్యారం మండలాల పెస మొబిలైజర్లు, తదితరులు పాల్గొన్నారు

## వనవాసి కళ్యాణ్ పరిషత్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**కొత్తగూడ జనవరి 8 ప్రభాత వార్త :**

వనవాసీ కళ్యాణ్ పరిషత్ ఆధ్వర్యంలో మండలం లోని గోపాలపురం మరియు తాటివారివేంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాల్లో వనవాసీ కళ్యాణ్ పరిషత్ నుండి ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ



శిబిరం లో ఏ రమేష్,బి జగదీష్ డాక్టర్లు 250 మందికి పైగా బిపి టేస్ట్ లు చేసి ఉచిత మందులు ఇవ్వడం జరిగింది మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కల్తి ఎల్లయ్య.జిల్లా సంఘ నాయకులు వాసం రమేష్, అచ్యారులు వట్టం హిందు పూర్వ విద్యార్థి వట్టం కౌశిక్ మాజీ సర్పంచ్.పూనెం సాయమ్మ మాజీ వార్డు సభ్యులు కల్తి రంగయ్య,మొగిలిపేల్లి పద్మ తుర్స వీరమ్మ, గ్రామం లోని పెద్దలు వట్టం సూరయ్య,వాసం పోమ్మయ్య, చిన్న సూరయ్య,పాపయ్య చింత పాపయ్య, జేగ్గా రావు తదితరులు వున్నారు.

# నేడే కోర మీసాలోడి కళ్యాణ మహోత్సవం

భీమదేవరపల్లి, ప్రభాతవార్త: కోర మీసాల వీరభద్రుని కళ్యాణ మహోత్సవానికి ఆలయ అధికారులు సర్వం సిద్ధం చేశారు. తెలంగాణ రాష్ట్ర లోని ప్రసిద్ధిగాంచిన వీరభద్రుని దేవాలయంలో సంక్రాంతి పర్వదినాన కళ్యాణ మహోత్సవానికి లక్షలాది భక్తులుఅధిక సంఖ్యలో కోరికలు నెరవేరేందుకు గుమ్మమీసాలు, కోర మీసాలు, పట్టు వస్త్రాలు సమర్పించి భక్తులు ప్రీతి పాత్రులు అవుతారు. తెలంగాణ రాష్ట్ర నలుమూలల ద్వారా అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యే క్రమంలో భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలవకుండా లోటుపాట్లు లేకుండా అధికారులు సమిష్టిగా కృషి చేస్తున్నారు. గత నెలలోనేభక్తుల రవాణా కోసం ఆర్టీసీ, తాగునీటి సమస్య, వైద్య, అసాంఘిక అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గట్టి పోలీస్ బందోబస్తు, వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది., కళ్యాణ మహోత్సవ కు మంత్రి పొన్నం, ప్రముఖులు: మంత్రి పొన్నం ప్రభాకర్ ఆలయ అభివృద్ధిలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్ జ్ఞాపకార్థం ధ్యానమందిరం 40 లక్షలతో ఏర్పాటు చేయడంతో ధ్యాన మందిరం లోనే వీరభద్రునికళ్యాణ మహోత్సవంతో ప్రారంభమవుతాయి. కళ్యాణ మహోత్సవానికి మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు రాష్ట్ర ప్రముఖులు హాజరయ్యే అవకాశం ఉందని ఆలయ అధికారులు తెలిపారు. ఆలయం ఆకర్షనీయరునులతో రంగురంగుల విద్యుత్ దీపాలతో ముస్తాబవడం గమనార్హం. బ్రహ్మోత్సవ కార్యక్రమం వివరాలు: 10న కళ్యాణ మహోత్సవం,13 న భోగి పండుగ, 14 న బండ్లు తిరుగుట,15 న కనుమ,16 న నాగవెల్లి ,పుష్పయాగం, 17 న త్రిశూల స్నానం, 18న అగ్నిగుండాలతో బ్రహ్మోత్సవాలు పూర్తి అవుతాయి. అన్ని ఏర్పాట్లు పూర్తి; వీరభద్రుని జాతర బ్రహ్మోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యేందుకు ఆర్టీసీ రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు హాజరయ్యేందుకు సౌకర్యం కల్పించాలని, జాతర ఏర్పాట్లు అన్ని సౌకర్యాలు భక్తులు కల్పించాలని ఆలయ ఈవో కిషన్ రావు అన్నారు

**హాజరవుతున్న మంత్రి పొన్నం, ప్రముఖులు**
**10న బ్రహ్మోత్సవాలు ప్రారంభం**
**18 న అగ్నిగుండాలతో పూర్తవుతాయి**
**భక్తులకు అన్ని సౌకర్యాలతో ఏర్పాట్లు**







# నేడు కోటగుళ్లలో ముక్కోటి ఏకాదశి ప్రత్యేక పూజలు



గణపురం జనవరి 9 ప్రభాతవార్త మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ తెలిపింది. ఉదయం గణపతి సందీశ్వరుని పూజ అనంతరం స్వామివారికి ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ఆధ్వర్యంలో రుద్రాభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించనున్నారు. ప్రతి సంవత్సరం నిర్వహించే పూజా కార్యక్రమాలు శుక్రవారం కూడా కొనసాగుతాయని పరిరక్షణ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలకు పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు.

# సహకార సంఘాల బలోపేతంతో ఆర్థికాభివృద్ధి సాధ్యం

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**



మహబూబాబాద్, జనవరి9, ప్రభాతవార్త: సహకార సంఘాల బలోపేతంతోనే ఆర్థికాభివృద్ధి సాధ్యమని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సహకార సంఘాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ మల్టీ పర్పస్ కోఆపరేటివ్ సొసైటిల ద్వారా క్షేత్రస్థాయిలో వ్యవసాయం, పాడిపరిశ్రమ, గీత పరిశ్రమ, స్వయం సహాయక సంఘాల అభివృద్ధి, జన్ ఔషధ వేరు హౌస్, పాల శీతల కేంద్రాలు, బీసి కార్పోరేషన్ ఇతర కార్పోరేషన్ల సొసైటిల ద్వారా జరిగే పథకాల అమలుతో పాటు మరింత వ్యాపార అభివృద్ధి కోసం ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తూ సంఘాలను చైతన్యపరుస్తుందన్నారు. జిల్లాలో కామన్ సర్వీస్ సెంటర్లను ప్రారంభించి సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. సహకార సంఘాల అభివృద్ధి కోసం జాయింట్ వర్కింగ్ కమిటీ వేసి సంబంధిత అధికారులను సభ్యులుగా చేర్చి పూర్తిస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సంబంధిత శాఖల అధికారులు వారి ఆధ్వర్యంలో నిర్వహించే సొసైటిలు కార్యక్రమాలను విస్తృతపరిచి సంఘాలను బలోపేతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్‌టొప్పొ, కె.వీరబ్రహ్మచారి, డిసిఒ వెంకటేశ్వర్లు, డీఏఓ విజయనిర్మల, జెడ్పీసీఈవో పురుషోత్తం, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, బీసి సంక్షేమశాఖ అధికారి నర్సింహస్వామి, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్‌కుమార్, ఎక్సైజ్‌శాఖ అధికారి కిరణ్, డిసిబిబి రజిత, విజయ డైరీ ప్రతినిధి పాల్గొన్నారు.

# హెవీ వెహికల్ నడపే డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలి..

**కలెక్టర్ ప్రావీణ్య**

జనవరి 9, ప్రభాతవార్త బాలసముద్రం : గురువారం హనుమకొండ ములుగు రోడ్డు పరిధిలోని ఆర్టీసీ శిక్షణ కళాశాలలో జిల్లా షెడ్యూల్ కులాల సహకార అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం, లైట్, హెవీ మోటార్ డ్రైవింగ్ శిక్షణ ముగింపు, ధ్రువీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ నుండి ఒక మంచి కార్యక్రమాన్ని నిర్వహించారని అన్నారు. హెవీ వెహికల్ నడపడం మామూలు విషయం కాదని, చాలా జాగ్రత్తగా నడపాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. డ్రైవింగ్ లో నైపుణ్యాలను గురించి శిక్షణలో తెలుసుకున్నారని అన్నారు. అర్బన్ ప్రాంతంలో ఉన్న జిల్లాకు ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించాలన్నారు. శిక్షణ పొంది ధ్రువీకరణ పత్రాలు పొందిన వారు టీ ప్రైడ్ పథకం కింద ఎస్సీ ఎస్టీలకు రాయితీ వస్తుందని, జిల్లా స్థాయి కమిటీలో సబ్సిడీని అప్రూవ్ చేస్తుంటామన్నారు. శిక్షణ పొందిన వారు వెహికల్ లోన్ తీసుకునేందుకు కన్సిడర్ చేస్తామన్నారు. జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలో వచ్చే వారంలో జాబ్ మేళాను కృషి చేస్తామన్నారు. రోడ్డు సేఫ్టీ అనేది ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ నెలలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. డ్రైవింగ్ లో శిక్షణ పొందిన 35 మంది హెచ్ఎంవి 12 మంది ఎల్ఎంవి అభ్యర్థులకు ధ్రువపత్రాలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఆనంద్, రవాణా శాఖ డీటీసీ శ్రీనివాస్, ఆర్టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఆపరేషన్స్ కేశరాజు భాను కిరణ్ డైరెక్టర్ ట్రైనింగ్ టీజీఎస్ ఆర్టీసీ సుధా పరిమళ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఆర్టీసీ ఐటిఐ ప్రిన్సిపల్ అర్పిత, ఇతర అధికారులతో పాటు శిక్షణ పొందిన డ్రైవర్లు పాల్గొన్నారు.




# ఆరోగ్యకేంద్రాల నిర్మాణ పనుల్లో జాప్యం పట్ల కలెక్టర్ అసంతృప్తి

**పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్షా..**



ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణ పనుల్లో జాప్యం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్, టిజియం ఎస్ఐడిసి ఇంజనీరింగ్ అధికారులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భాగిర్తిపేట, చెన్నపురం, రంగయ్యపల్లి, సుల్తాన్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నవంబర్ 2022 సంవత్సరంలో పూర్తి చేయాల్సి ఉండగా ఎందుకు పూర్తి చేయలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధులు మంజూరు చేసినా ప్రజావసరాల పనుల్లో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాప్యం కారణంగా ప్రజలకు ఆరోగ్య సేవలు అందడంలో ఆటంకం కలుగుతుందని అన్నారు. తక్షణమే కాంట్రాక్టర్‌ను మార్చి పనులు ప్రారంభించాలని కాంట్రాక్టర్ల ద్వారా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తాడిచర్ల, మహాముత్తారంలో వైద్యుల నివాస గృహాలు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. గోరికొత్తపల్లి, జడలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణ పనులు ప్రారంభించాలని పీఆర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మల్హర్ మండల వల్లెంకుంటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి ప్రతిపాదనలు అందచేయాలని సూచించారు. నీతి ఆయోగ్ నిధులతో వైద్య శాఖకు మంజూరు చేసిన పరికరాలు వినియోగంపై నివేదికలు అందచేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. పలిమేల, ఘోరి కొత్తపల్లి మండలాల్లో 108 అంబులెన్స్‌లు మంజూరుకు ప్రతిపాదనలు అందచేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, పిఆర్ఈ వెంకటేశ్వర్లు, సిపిఒ బాబురావు, టిజిఎంఐడిసిఈ ప్రశాంత్ పాల్గొన్నారు.

# అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు కుటుంబానికి ఎస్పీ కిరణ్ ఖరే పరామర్శ..

ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి

గత 30 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు నేత మచ్చ సోమయ్య అలియాస్ సమ్మయ్య కుటుంబాన్ని జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే గురువారం సందర్శించారు. భూపాలపల్లి మండల పంబాపూర్ గ్రామానికి చెందిన అజ్ఞాత మావోయిస్టు, మచ్చ సోమయ్య, ఇంటికి వెళ్లి ఆయన భార్య గురువారం సందర్శించారు. భూపాలపల్లి మండల పంబాపూర్ గ్రామానికి చెందిన అజ్ఞాత మావోయిస్టు, మచ్చ సోమయ్య, ఇంటికి వెళ్లి ఆయన భార్య సుగుణమ్మకు దుప్పట్లు, మెడికల్ కిట్, నిత్యవసర వస్తువుల సరుకులను ఎస్పీ అందజేసి, అజ్ఞాత మావోయిస్టు కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి, వారి జీవనోపాధి, కుటుంబ పరిస్థితి, కుటుంబ నేపథ్యం, పిల్లల పరిస్థితి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సోమయ్య కుటుంబ సభ్యులకు ఎలాంటి సమస్యలు ఎదురైన అవసరమైన వైద్య చికిత్సలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ మాట్లాడుతూ..మచ్చ సోమయ్య అలియాస్ సమ్మయ్య అడవి వీడి జనంలోకి రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ పోలీసుల నిఘా పటిష్టంగా ఉందని, ఇప్పటికే తెలంగాణకు చెందిన అనేక మంది మావోయిస్టులు ఎన్కౌంటర్‌లలో హతమయ్యారని అన్నారు. అజ్ఞాత జీవితం గడుపుతున్న మావోయిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, సోమయ్య ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిస్తే, ఆయనపై ఉన్న రివార్డ్ మరియు ప్రభుత్వం నుంచి అనేక ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని ఎస్పి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పి బోనాల కిషన్, భూపాలపల్లి డీఎస్పి ఎ.సంపత్ రావు, సిఐ నరేష్ కుమార్, ఎస్సైలు సుధాకర్, రమేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

